
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు చంద్రబాబుకు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


సంపుటి:01 సంచిక:03 గురువారం అక్టోబర్ 17, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Ananthapuramu, Vijayawada Circulated at AndhraPradesh & Telangana


# పారిశ్రామిక పాలసీకి పచ్చజెండా

‘‘ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చ జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు, చెత్త పన్ను రద్దు, ఆలయాల పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీలలో పోస్టుల భర్తీ వంటి అంశాలపై చర్చించారు. క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0 కి ఆమోద ముద్ర వేసింది. 20లక్షాల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొందించారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసేలా పాలసీ తీసుకొచ్చారు. నూతన ఎంఎస్ఎంఈ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామికవేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది..’’



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోకి పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా పారిశ్రామికాభివృద్ధి పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఈ 2024-29 పారిశ్రామిక అభివృద్ధి పాలసీని రూపొందించారు. అలాగే ఎక్కువ ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇక ప్రోత్సాహకాలను కూడా ఎస్క్రో ఖాతాలో వేసేలా ఏపీ ఇండస్ట్రియల్ పాలసీని రూపొందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీకి మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పాలసీకి కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఇక వీటితో పాటుగా ఆహారశుద్ధి విధానంపై కూడా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఎలక్ట్రానిక్ పరిశ్రమలను ప్రోత్సహిం చేలా పాలసీ రూపకల్పనపై కూడా కేబినెట్ చర్చించినట్లు సమాచారం. ఇక మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూమి కేటాయింపులపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో

## ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకువచ్చాం: సీఎం చంద్రబాబు

2లో

టీడీపీ కార్యాలయంపై దాడి కేసు...

# వైసీపీ నేత సజ్జలకు మంగళగిరి పోలీసుల నోటీసులు

2

-సజ్జలపై ఇప్పటికే లుక్ అవుట్ నోటీసుల జారీ

- ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డుకున్న ఎయిర్ పోర్టు పోలీసులు

-తాజాగా విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేసిన మంగళగిరి పోలీసులు

-ఇప్పటికే పలువురు నేతల విచారణ

## ఏపీలో అసలు ప్రభుత్వం ఉందా?



అక్టోబర్ 7న విదేశానికి వెళ్తే.. 10న నోటీసు ఇచ్చారు

2021లో టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగితే ఇప్పుడు మళ్లీ కొత్తగా నోటీసులు

ఈడీ ఆస్తుల అటాచ్‌మెంట్ జరిగింది.. కానీ చంద్రబాబుకు క్లీన్ చిట్ అంటూ ప్రచారమా?

నేను ఏ తప్పు చేయలేదు. ఎందుకు పారిపోతాను?

రాష్ట్రంలో ప్రజా పాలన లేదు.. కేవలం వేధింపులే

ఏ మాత్రం నైతికత ఉందా? అంతగా తప్పుదోవ పట్టించడమా?

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

# తీవ్ర వాయుగుండం

## ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు ఆకస్మిక వరద హెచ్చరికలు

బంగాళాఖాతంలో వాయుగుండం

నెల్లూరుకు 370 కి.మీ దూరంలో కేంద్రీకృతం

భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం




లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- బంగాళాఖాతంలో వాయుగుండం తీవ్రంగా మారి తీరంవైపు దూసుకొస్తోంది. ఇది నెల్లూరు-పుదుచ్చేరి మధ్య గురువారం తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

మిగతా 2లో

# జమ్ముకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం



-శ్రీనగర్‌లోని షేర్-ఇ- కశ్మీర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రమాణస్వీకారోత్సవం

-ఒమర్ అబ్దుల్లాతో ప్రమాణస్వీకారం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా

-ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఘన విజయం

2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డిఏ పెంపు

2లో

## భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



## హరియానా బీజేపీ శాసనసభాపక్ష నేతగా సైనీ ఎన్నిక

- నేడు ప్రమాణస్వీకారం

ఛండీఘర్: హరియాణా బీజేపీ శాసనసభాపక్ష నేతగా నాయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చండీగఢ్‌లో బుధవారం ఉదయం జరిగిన సమావేశంలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు సైనీని తమ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. కేంద్ర పరిశీలకులుగా సమావేశానికి హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తదితరులు నాయబ్ సింగ్ సైనీకి శుభాకాంక్షలు తెలిపారు."నాయబ్ సింగ్ సైనీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. హరియాణాలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్ల పాటు ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉంటుంది. మనోహర్ లాల్ ఖట్టర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయి. ఎన్నికల సమయంలో ఏ విషయాన్నీ ప్రతిపక్షం వదిలిపెట్టలేదు. అగ్నివీర్లకు సంబంధించి తప్పుడు ఊహాగానాలు సృష్టించింది. ప్రతి అగ్నివీర్‌కు పెన్షన్‌తో కూడిన ఉద్యోగాన్ని ఇస్తాం" అని అమిత్ షా హామీ ఇచ్చారు.బీజేపీ శాసనసభా పక్ష నాయకుడిగా ఎంపికైన తర్వాత నాయబ్ సింగ్ సైనీ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ విధానాలపై విశ్వాసం ఉంచారని తెలిపారు. అందుకే మూడోసారి బీజేపీ ప్రభుత్వానికి జై కొట్టారని చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న ప్రధాని మోదీ దార్శనికతను ముందుకు తీసుకెళ్లమని సైనీ కోరారు. అనంతరం పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ జిలేబీ తినిపించారు.

మిగతా 2లో

## ఏపీ నుంచి రిలీవ్... తెలంగాణ సీఎస్‌కు ఆ ముగ్గురు అధికారులు రిపోర్ట్

ఏపీ నుంచి రిలీవ్ అయిన సృజన, హరికిరణ్, శివశంకర్

తెలంగాణ నుంచి వాణీప్రసాద్, కరుణ, రోనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్

ప్రస్తుత రాష్ట్రాల్లోనే కొనసాగించాలన్న అధికారుల విజ్ఞప్తి... కోర్టులో దక్కని ఊరట

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఐఏఎస్‌లు సృజన, హరికిరణ్, శివశంకర్ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి రిపోర్ట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని డీవోపీటీ ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వారికి క్యాట్, హైకోర్టులో తీర్పు అనుకూలంగా రాలేదు. దీంతో అధికారులు ఇరు రాష్ట్రాల నుంచి రిలీవ్ అయ్యారు.తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లవలసిన వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి కూడా తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. ఏపీ నుంచి సృజన, హరికిరణ్, శివశంకర్ రిలీవ్ అయ్యారు. వీరు ముగ్గురు తెలంగాణ సీఎస్‌కు ఈరోజు రిపోర్ట్ చేశారు.

# ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుకు శ్రీ సూర్య విద్యా సంస్థల అధినేత సూర్య గారు ఎంపిక



ఏలేశ్వరం మండలం

జే అన్నవరం, శ్రీ సూర్య విద్యాసంస్థల డైరెక్టర్ కె.వి. సూర్యనారాయణ గారు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ & టీచర్స్ ఆర్గనైజేషన్ (SPLTO) వారు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును ఉత్తమ విద్యాసంస్థల ప్రతినిధులకు ఇస్తుంటారు. ఈ సంవత్సరం ప్రతిభ అవార్డును శ్రీ సూర్య విద్యాసంస్థల డైరెక్టర్ కె.వి. సూర్యనారాయణ గార్కి అందించనున్నట్లు (SPLTO) గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె. ఎస్. లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య గారు గురువారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు, ఈనెల 15వ తేదీన ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి ఉత్సవాల్లో భాగంగా 20వ తేదీన గుంటూరులో జరగనున్న కార్యక్రమంలో కె.వి. సూర్యనారాయణ గారికి ప్రతిభ అవార్డు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాభూమి

## ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డిఏ పెంపు

న్యూఢిల్లీ : ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డిఏ) 3 శాతం పెంపునకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆమోదించింది. ఈ ఏడాది దీపావళి పండగ ముందు డిఏ పెంపుతో కోటికి పైగా ఉద్యోగులు లబ్ధి పొందనున్నారని తెలిపింది. 2024, జులై 1 నుండి ఈ పెంపు అమల్లోకి వచ్చే ఈ పెంపు డిఏ బేసిక్ శాలరీలో 53 శాతానికి చేరనుంది."7వ కేంద్ర వేతన సంఘం సిఫారసుల ఆధారంగా ఈ పెరుగుదల ఉంది. డిఏ, డిర్ రెండింటి కార ణంగా ప్రభుత్వంపై ఏడాదికి రూ.9,448.35 కోట్ల ప్రభావం పడనుంది " అని కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది.

ఈ పెంపుతో సుమారు 49.18 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 64.89 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారని తెలిపింది.ప్రభుత్వం చివరిసారిగా లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024, మార్చిలో డిఏ, డిర్‌ను 4 శాతం పెంచిన సంగతి తెలిసిందే.

## పారిశ్రామిక పాలసీకి పచ్చజెండా

మొదటిపేజీ తరువాయి

ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ధరల నియం త్రణపై మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటితోపాటు డ్రగ్స్ కట్టడి, అక్రమ మద్యం అమ్మకాల నియంత్రణ కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయనున్నారు. రాజధాని అమరావతి కేంద్రంగా యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు, చెత్త పన్ను రద్దు, దేవాలయాల్లో పాలక మండళ్ల నియామకం, కొత్త మున్సిపాలిటీలలో పోస్టులు వంటిపైనా ఏపీ మంత్రివర్గం చర్చిస్తోంది.ఏపీలోని తాజా రాజకీయ పరిస్థితులపైనా కూడా సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించారు. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు రేపు హర్యానా వెళ్లనున్నారు. హర్యానా సీఎంగా నాయబ్‌సింగ్ సైనీ రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి 2 గంటల వరకూ చండీగఢ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. అనంతరం చండీగఢ్‌లో జరిగే ఎన్డీయే పక్షాల సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు.

## జమ్ముకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం

జమ్ము:జమ్ముకాశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు.బుధవారం ఉదయం 11.30 గంటలకు దాల్ లేక్ ఒడ్డున ఉన్న షేర్ ఐ కాశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్లో ఒమర్ అబ్దుల్లా చేత గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రితో పాటు 9 మంది మంత్రులు సైతం ప్రమాణం చేశారు.ఇటీవల జరిగిన జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 42 స్థానాల్లో విజయం సాధించగా.. నలుగురు స్వతంత్రులు, ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరయ్యారు.నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ పదేళ్ల తర్వాత జమ్ములో అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. జమ్ము కశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేశాక..ప్రమాణ స్వీకా రం చేస్తున్న తొలి సీఎంను తానేనన్నారు.గడిచిన పదేళ్లలో ఇక్కడి ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.

## తీవ్ర వాయుగుండం

మొదటిపేజీ తరువాయి

కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెన్నా పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బఅందాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు దూసుకువస్తోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 280 కిలోమీటర్లు, నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాయుగుండం పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. దీని ప్రభావంతో ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా, పెన్నా నది పరీవాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇప్పటికే సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగినట్టు ప్రభుత్వం వెల్లడించింది. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపింది.అయితే ఈరోజు అర్ధరాత్రి 12 నుండి మూడు గంటల మధ్యలో వాయుగుండం తీరం దాటుతుంది. తమిళనాడులోని పొన్నేరి సూళ్లూరుపేటలో పులికాట్ సరస్సు వద్ద ల్యాండ్ ఫాల్ అయ్యే ఛాన్స్ ఉంది అని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ పేర్కొన్నారు. తీరం దాటినా తరువాత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తడ, సూళ్లూరుపేట, సత్యవేడు, వరదయ్యపాలెం, బిఎమ్ కండ్రిగ, దొరవారిసత్రం, కేవిబి పురం మండలాలు ప్రజలు అత్యంత అప్రమత్తం ఉండాలీ అని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా సూళ్లూరుపేట నియోజకవర్గ అధికారులు అప్రమత్తం ఉండాలీ. వచ్చె 24 గంటలు మనకు అత్యంత కీలకం. భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో ప్రజలందరూ అప్రమత్తం గా ఉండాలీ అని పేర్కొన్నారు. అలాగే ఈ వర్షాల నేపథ్యంలో రేపు ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ కాలేజీలకు సేలవులు ప్రకటించారు .

టీడీపీ కార్యాలయంపై దాడి కేసు...

## వైసీపీ నేత సజ్జలకు మంగళగిరి పోలీసుల నోటీసులు

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:- తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసు వైసీపీ కీలక నేతల మెడ చుట్టూ బిగుసుకుంటోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన పోలీసులు తాజాగా వైసీపీ నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు జారీచేశారు. గురువారం ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరు కావాలని పేర్కొన్నారు.టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో సజ్జల ప్రమేయం కూడా ఉందని గుర్తించిన పోలీసులు ఆయన దేశం విడిచి పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. దీంతో నిన్న ఆయనను ఢిల్లీ విమానాశ్రయం పోలీసులు అడ్డుకుని తిరిగి వెనక్కి పంపారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ తాజాగా ఆయనకు నోటీసులు జారీచేశారు.2021 అక్టోబర్ 19న వైసీపీ శ్రేణులు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. ఈ కేసులో వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురాంలను పోలీసులు ఇప్పటికే పలు దఫాలుగా పిలిచి, విచారించారు. కేసు కీలక దశలో ఉండడంతో దాడితో ప్రమేయం ఉన్న వైసీపీ ముఖ్య నేతలను విచారించేందుకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే సజ్జలకు నోటీసులు జారీ చేశారు.

# ఏపీలో అసలు ప్రభుత్వం ఉందా?

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? అరాచకానికి హద్దు లేదా? అంటూ వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్యలపై సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు హాజరు కావాలంటూ మంగళగిరి పోలీసులు ఇచ్చిన నోటీసులపై ఆయన స్పందించారు. ఎంతటి అబద్ధాన్ని అయినా చంద్రబాబు నిజంగా మల్చుతారని.. పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారంటూ ధ్వజమెత్తార్తు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.నిన్నటి (15వ తేదీ, మంగళవారం) నుంచి ఎల్లో మీడియా నాపై అదేపనిగా దుష్ప్రచారం చేస్తోంది. నేను విదేశాల నుంచి వస్తుంటే, నన్ను విమానాశ్రయంలో ఆపితే.. నేను నేరం చేసి పారిపోతుంటే ఆపినట్లు.. వారి పైత్యమంతా ఒలకపోస్తున్నారు. డిబేట్లలో దారుణంగా చర్చిస్తున్నారు. తమకు మీడియాలో బలం ఉంది కాబట్టి, ఏ అబద్ధాన్ని అయినా ప్రచారం చేయొచ్చని అలా చేస్తున్నారు. నేను, నా కుటుంబంతో ఈనెల 7న ఢిల్లీ నుంచి బాలి వెళ్లి, 14వ తేదీన తిరిగి వచ్చాను. ఢిల్లీ విమానాశ్రయంలో మధ్యాహ్నం 3.30కి ల్యాండ్ అయ్యాను. 6 గం.కు విజయవాడ ఫ్లైట్ క్యాచ్ చేయాల్సి ఉంది.అక్కడ నన్ను ఇమ్మిగ్రేషన్ వాళ్లు ఆపారు. కారణం మాత్రం చెప్పలేదు. తమకు గుంటూరు ఎస్పీ నుంచి లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్ఓసీ) వచ్చిందని చెప్పారు. నేను విదేశాలకు వెళ్లడం లేదని, తిరిగి వస్తున్నానని, ఇప్పుడు కూడా విజయవాడకే వెళ్తున్నానని చెప్పినా, తామేం చేయలేమన్నారు. అది వేధింపు తప్ప, మరేదీ కాదు. ఈనెల 25వరకు ఏ చర్య తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని చెప్పడంతో, మోడిఫికేషన్ చేశారు. దాంతో ఆరోజు ఫ్లైట్ మిస్ అయి, మర్నాడు ఉదయం ఫ్లైట్‌కు విజయవాడ వచ్చాను.



చట్టం అనేది ఒకటి ఉంటుంది కదా? అధికారం ఉండొచ్చు. కేసులు పెట్టొచ్చు. కానీ కోర్టులు అనేవి ఉన్నాయి కదా? మేము కచ్చితంగా కోర్టును ఆశ్రయిస్తాం. మాకు కోర్టులపై విశ్వాసం ఉంది. పోలీసు వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేశారు. నిన్న గుంటూరు ఎస్పీ నుంచి ఇమ్మిగ్రేషన్ అధికారులకు నిన్న లెటర్ వచ్చింది. అందులో నన్ను ఆపాల్సిన అవసరం లేదని రాశారు. నేను బాలి వెళ్లింది ఈనెల 7న అయితే, నాపై లుక్ అవుట్ నోటీస్‌ను ఈనెల 10న ఇచ్చారు. అంటే నేను వెళ్లినట్లు తెలుసుకుని ఆ నోటీసు ఇచ్చారేమో?. అయినా నాపై ఎల్లో మీడియాలో పిచ్చిపిచ్చిగా విమర్శలు. వ్యాఖ్యలు. ఆరోపణలు.

నేను పారిపోతుంటే పట్టుకున్నారని ఆరోపణలు చేశారు. అసలు మేమెందుకు పారిపోతాము. ఏం తప్పు చేశామని? మాపై మీరు తప్పుడు కేసు పెట్టారు.

ఆనాడు మీమీద కేసులు పెట్టారంటే, అన్నింటికీ ఆధారాలు ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ఆధారాలతో సహా అడ్డంగా దొరికినా మీ పెండ్యాల శ్రీనివాస్ నోటీస్ తీసుకుని విదేశాలకు పారిపోయారు.

చంద్రబాబు అరెస్టు కూడా కక్ష సాధింపుతో జరగలేదు. సిట్ దర్యాప్తు తర్వాత పక్కా ఆధారాలతోనే ఆయన్ను అరెస్టు చేశారు. అచ్చెన్నాయుడుపై కేసు కూడా అంతే. అన్ని ఆధారాలతోనే ఆయన్ను అరెస్టు చేశారు. మేం ఏ తప్పు చేయలేదు. మీ పార్టీ ఆఫీస్‌మీద దాడి ఎప్పుడో మూడేళ్ల క్రితం జరిగింది. అది కూడా ఎందుకు జరిగిందో అందరికీ తెలుసు. అయినా, అంత నిస్సిగ్గుగా ఎలా మాట్లాడుతున్నారు. ఎందుకంత నీచంగా వ్యాఖ్యలు, విమర్శలు చేస్తున్నారు. ఆ కేసులో నన్ను ఎక్కడో 131వ ముద్దాయిగా చేర్చారు. కేసులో నాపేరు నమోదు చేయడంతో, కోర్టును ఆశ్రయిస్తే, సెప్టెంబరు 20న హైకోర్టు ఆదేశం ఇచ్చింది. అక్టోబరు 25 వరకు నాపై ఏ చర్య తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

మరి అంత క్లియర్‌గా ఆదేశాలు ఉంటే, నేను విదేశాలకు వెళ్లి, తిరిగి వస్తుంటే, ఆపడం ఏమిటి? కోర్టు డైరెక్షన్ వచ్చిన తర్వాత 17 రోజులకు నేను విదేశాలకు వెళ్లి, 24 రోజుల తర్వాత తిరిగి వస్తుంటే, ఎల్ఓసీ పేరుతో ఆపడం ఏమిటి? మరోవైపు ఎల్లో మీడియాలో కనీస ఇంగిత జ్ఞానం లేకుండా విమర్శలు చేయడం అత్యంత హేయం. ఆ ఛానళ్లలో గతి తప్పిన పిచ్చి చర్చలు. విమర్శలు, వ్యాఖ్యలు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం అనేది లేదు. అంతా గుండారాజ్యం. లోకేష్ చెప్పినట్లు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. పోలీసుల వ్యవహారం అలా ఉంటే, ఛానళ్లలో పిచ్చి డిస్కషన్స్ చేస్తూ, అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారు. నిన్న చూశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తే.. ఈడీ చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. ఏమైనా కామన్‌సెన్స్ ఉందా?. అక్కడ స్కామ్ జరిగింది కాబట్టే, ఈడీ కేసు దర్యాప్తు చేస్తోంది. ఆస్తుల అటాచ్‌మెంట్ జరుగుతోంది. ఆ కేసు అంత క్లియర్‌గా ఎస్టాబ్లిష్ చేస్తుంటే, చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇస్తూ, తమ మీడియాలో రాయిస్తున్నారు. చంద్రబాబు నేరం చేశాడు కాబట్టే, ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. అయినా దాన్ని క్లీన్‌చిట్ అని సిగ్గు లేకుండా రాస్తున్నారు. అలా జనాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

అంటే, వారు టార్గెట్ చేసుకున్న వారిని ఎలాగోలా కేసులో ఇరికించేందుకు.. ఎవరినో పట్టుకురావడం, ఏదేదో చెప్పించడం అలవాటుగా మారింది. ముంబై నటిని తీసుకొచ్చి ఎవరెవరి పేర్లో చెప్పించారు.

నిజానికి టీడీపీ ఆఫీస్‌మీద దాడి ఘటనలో అసలు కేసే లేకపోతే, దాన్ని ఇప్పుడు సీఐడీకి అప్పగిస్తారట. చూస్తుంటే దాన్ని దేశద్రోహం కేసుగా తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. 2024 ఎన్నికలకు ముందు మీడియాను అడ్డుపెట్టుకుని ఎలా రాజకీయాలు చేశారో.. ఇప్పుడు కూడా అధికారంలోకి వచ్చినా, అదే మీడియా సహకారంతో, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, తప్పుడు కేసులు పెడుతున్నారు. వేధిస్తున్నారు. వైయస్ జగన్‌గారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. దాంట్లో భాగంగానే, నాపై ఎల్ఓసీ ఉందని, నన్ను విమానాశ్రయంలో ఆపారు.

ప్రజలు అన్నీ గమనించాలి. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయదు. అలా చేస్తుందని కూడా అనుకోవడానికి లేదు. కేవలం వేధింపులు, దాడులు మాత్రమే ఈ ప్రభుత్వం చేస్తోంది. టీడీపీ ఆఫీస్‌పై దాడి ఘటనలో అసలు కేసు పెట్టడానికి అవకాశం కూడా లేదు. కానీ వారి ఉద్దేశం మమ్మల్ని వేధించడం. మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేయడం. మా పార్టీ నాయకులు ప్రజల్లో తిరగొద్దు. అసలు మా పార్టీనే ఉండొద్దు అన్నది వారి కుట్ర, కుతంత్రం. అందుకే ఇవన్నీ.. మొన్న చూశారు కదా!. బోట్లతో ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టే కుట్ర చేశామని కూడా కేసు పెట్టారు. ఎవరెవరినో తీసుకొచ్చి లోపల వేశారు. వారితో ఎవరెవరి పేర్లో చెప్పించి, కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని ప్రజలు గమనించాలి.

రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? కోర్టు ప్రొటెక్షన్ ఉంది కాబట్టి నన్ను ఎయిర్‌పోర్టు నుంచి వదిలేశారు. అందుకే ఇవన్నీ కక్ష సాధింపు, వేధింపులు తప్ప, మరొకటి కాదని సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చి చెప్పారు.

## భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. తిరుపతి, ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు సహా పలు జిల్లాల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నందున యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీ ఎం సూచించారు. అలాగే వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సీఎంఓ అధికారులను ఆదేశించారు. ఇక భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో అధికారులు కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేశారు. వాకాడు, గూడూరు, తడ, సూళ్లూరుపేట, కోట, చిల్లకూరు, వెంకటగిరిలో భారీ వర్షం కురు స్తోంది. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం రన్‌వేపైకి భారీగా నీరు చేరింది. దీంతో ల్యాండింగ్ సమస్య తలెత్తడంతో ఇండిగో ఫ్లైట్‌ను చెన్నైకి దారి మళ్లించారు.

## హరియానా బీజేపీ శాసనసభాపక్ష నేతగా సైనీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

చండీగఢ్‌లో బుధవారం జరిగిన సమావేశం అనంతరం ప్రభుత్వ ఏర్పాటు అనుమతి ఇవ్వాల్సిందిగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ బండారు దత్తాత్రేయను కోరారు నాయబ్ సింగ్ సైనీ. ఆ సమయంలో ఆయన వెంట అమిత్‌షాతోపాటు పలువురు నాయకులు కూడా ఉన్నారు.

మరోవైపు, నాయబ్ సింగ్ సైనీ గురువారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా వెళ్లనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో హరియాణా ముఖ్యమంత్రిగా సైనీ ఈ ఏడాది మార్చిలో బాధ్యతలు స్వీకరించారు. పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు.

అందుకే సైనీనే రెండోసారి సీఎంగా కొనసాగించడానికి అధిష్ఠానం సుముఖత వ్యక్తంచేసింది. ఈ నెల 8న ఎన్నికల ఫలితాలు వెల్లడి కాగా, ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించింది. మొత్తం 90 స్థానాలు ఉన్న అసెంబ్లీలో ఆ పార్టీ 48 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 37 సీట్లకే పరిమితమైంది.

## ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకువచ్చాం: సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు స్వయంగా మీడియా ముందుకు వచ్చారు. మీడియా సమావేశంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకువచ్చామని వెల్లడించారు. 1. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ పాలసీ ,2. ఏపీ ఎంఎస్ఎంఈ, ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్ మెంట్ పాలసీ,3. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ,4. ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ,5. ఏపీ ప్రైవేటు పార్కుల పాలసీ,6. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ... తీసుకువచ్చినట్టు వివరించారు. క్యాబినెట్ సమావేశంలో ఈ ఆరు కొత్త పాలసీలపై చర్చించి ఆమోదం తెలిపామని చంద్రబాబు పేర్కొన్నారు.

థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ అనేది తమ నినాదం అని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనేది తమ ప్రభుత్వ నినాదమని చంద్రబాబు తెలిపారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త ఉండడమే తమ విజన్ అని, ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి రావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల వేళ మేనిఫెస్టోలోనూ తాము ఇదే చెప్పామని గుర్తు చేశారు. పెట్టుబడులు తీసుకువస్తాం... అభివృద్ధి చేస్తాం... సంపద పెంచుతాం... పెంచిన ఆదాయం పేదలకు సంక్షేమ రూపంలో అందిస్తాం అని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులు రాబట్టడంపై దృష్టి సారిస్తామని, తీవ్రస్థాయిలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "నాలెడ్జ్ ఎకానమీ, అగ్రికల్చర్, ఆక్వా, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు మన రాష్ట్ర బలాలు. పెట్టుబడి రహిత ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహిస్తాం. ఎంఎస్ఎంఈలను భారీ ఎత్తున ముందుకు తీసుకెళతాం... ప్రతి కుటుంబం ఒక చిన్న తరహా పరిశ్రమ పెట్టేలా ప్రోత్సహిస్తాం. అందుకోసం ప్రభుత్వమే శిక్షణ ఇచ్చి, సాయం చేస్తుంది. ఇక, రాయలసీమను ఆటోమొబైల్ హబ్ గా తీర్చిదిద్దుతాం. రాయలసీమ ప్రాంతానికి ఉన్న అనుకూలతను సద్వినియోగం చేసుకుంటాం. ఇక్కడ భూమి ఉంది, నీళ్లు ఉన్నాయి, కరెంటు ఉంది... ఆటోమొబైల్ హబ్ కావడానికి అవసరమైన అన్ని అంశాలు రాయలసీమలో ఉన్నాయి. సౌర, పవన శక్తిని కూడా ముందుకు తీసుకెళతాం. వీటన్నింటిని సమీకృతం చేస్తూ రాయలసీమను మరో స్థాయికి తీసుకెళతాం. అదే సమయంలో, ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకు తగిన ప్రణాళికలు మా వద్ద ఉన్నాయి. భోగాపురం ఎయిర్ పోర్టు, భావనపాడు పోర్టులను సకాలంలో పూర్తి చేస్తాం. ఇక్కడ 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. విశాఖను బెస్ట్ సిటీగా, నాలెడ్జ్ ఎకానమీకి కేరాఫ్ అడ్రస్ గా తీర్చిదిద్దుతాం. ఇకపై ఏపీలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కాదు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఉంటుంది. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు ఎన్ని ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే అన్ని మంచి రాయితీలు అందిస్తాం. గ్లోబల్ బ్రాండ్స్ ను మరింత ముందుకు తీసుకెళతాం. ఫార్చ్యూన్ 500 కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తాం. మా విజన్ స్వర్ణాంధ్ర-2047. పరిశ్రమలకు సంబంధించి ఉత్పాదక వ్యయం తగ్గించాలనేది మా లక్ష్యం. అదే సమయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెంచుతూ, అంతర్జాతీయస్థాయి తయారీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం. ఒక్క తయారీ రంగంలోనే ఐదు లక్షల ఉద్యోగాలను సాధించడం మా టార్గెట్. ప్రతి నియోజకవర్గంలో ఒకటి కంటే ఎక్కువగా ఇండస్ట్రియల్ పార్కులు ఉండేలా చూస్తాం... మా ఇండస్ట్రియల్ పాలసీలో ముఖ్యమైన అంశం కూడా ఇదే. తూర్పు తీరంలో మన రాష్ట్రం మధ్యలో ఉంటుంది.. అదే మన బలం. దీన్ని సద్వినియోగం చేసుకుంటాం" అని చంద్రబాబు వివరించారు.

3 గురువారం, అక్టోబర్ 17, 2024
Thursday, October 17, 2024
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా, తిరుపతి

## కాలుష్య రహిత నగరానికి నిపుణులతో సమావేశం

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

విజయవాడలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు, కాలుష్య రహిత నగరానికి ఆ ఆ రంగం నిపుణులతో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంలో తమ చాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేస్ట్ వాటర్ ప్రాసెస్,పారిశుద్ధ్య నిర్వహణ మరియు నగరాభివృద్ధి దిశగా చర్చించారు. కాలుష్య రహిత సమాజానికి తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణకి మెరుగైన వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాస్మిక్ హిలోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఢిల్లీ సభ్యులు, కేజీ ఎంపీ పార్టనర్స్ నిపుణులు, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్య కుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు ఎకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## యువతరం ఆలోచనే కీలకం.డాక్టర్ కే ఉమామహేశ్వరరావు





ప్రజాభూమి, రామచంద్రపురం

యువతరం ఆలోచనా విధానమే కీలకమని స్విమ్స్ – శ్రీ పద్మావతి మెడికల్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఫార్మాకాలజీ విభాగాధిపతి డా. కె. ఉమామహేశ్వర రావు అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో బుధవారం నిర్వహించిన "పట్టభద్రుల దినోత్సవంలో ముఖ్య అతిధిగా డా. కె. ఉమామహేశ్వర రావు, మరియు గౌరవ అతిధిగా డా. దినకర్ బాబు బొల్లిని, ఛైర్మెన్ వేదనారాయణ విద్యాసంస్థలు పుత్తూరు హజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా దినకర్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం టెక్నాలజీ వైపు నడుస్తుందనీ, ఆ టెక్నాలజీని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను చేరాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధిని సృష్టించే వారిగా ఎదిగేందుకు తమను తాము తిర్చి దిద్దుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి నగదు ప్రోత్సాహకంతో పాటు ఫార్మా డి పట్టభద్రులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డి పట్టభద్రులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు:

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి,తిరుపతి,

అక్టోబర్ 17వ తేది (నేడు) గురువారం తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మరియు వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 17న (నేడు) గురువారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## అధైర్య పడకండి అందుబాటులోనే ఉన్నాను...

### ఎమ్మెల్యే పులివర్తి నాని




ప్రజా భూమి, తిరుపతి రూరల్

తుఫాను ప్రభావంతో వరుసగా కురుస్తున్న వర్షాలతో చంద్ర గిరి నియోజక వర్గం, తిరుపతి రూరల్ మండలంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల లో కొన్ని ప్రాంతాలు నీట మునిగాయి. చంద్రగిరి ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. నీటి మునిగిన ప్రాంతాల్లోని ప్రజలకు ఆహారం, త్రాగునీరు, వసతికి సంబంధించి అధికారులతో ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి ఎవరికి ఏ అవసరం వచ్చినా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వయంగా ముంపు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలకు అన్ని రకాల సహాయ చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ధైర్యంగా ఉండాలని ప్రజలను కోరారు

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన తహసిల్దార్ వెంకటరమణ

పజా భూమి, రామచంద్రపురం

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో రామచంద్ర పురం మండలం లోని సి. రామాపురం , సిద్దేశ్వర ఎస్టి కాలనీ, రాయలచెరువు కట్ట పలు వరద ప్రభావిత ప్రాంతాలను మండల తాహసిల్దార్ వెంకటరమణ రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అక్కడి పరిస్థితులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ త్రాగునీరు, నిత్యవసర వస్తువులు అన్ని అందుబాటులో ఉండేలా చూడాలని అధికారుల ఆదేశించారు. ఎలాంటి విపత్తుల పరిస్థితి ఏర్పడిన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయాల్సిందిగా తెలిపారు. తాహసిల్దార్ వెంట ఆర్ ఐ. కృష్ణమ్మ, వివిధ శాఖల అధికారులు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు





## కోకో సాగులో సవాళ్లను అధిగమించేందుకు సమష్టి వ్యూహాలు

- నాణ్యమైన మొక్కలు, పంట యాజమాన్యంతో అధిక దిగుబడులు
- ఏపీ కోకో బీన్స్‌కు ప్రపంచంలోనే అత్యుత్తమైన ఘనా బీన్స్‌తో సమాన నాణ్యత
- రాష్ట్రంలో ఏటా అయిదు వేల హెక్టార్లలో కోకో విస్తరణకు ప్రణాళికల రూపకల్పన
- కోకోపై అంతర్రాష్ట్ర భాగస్వామ్య పక్షాల మేధోమథన సదస్సులో ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

కోకో సాగులో సవాళ్లను అధిగమించి, అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయంతో రైతులకు మేలు జరిగేందుకు సమష్టి కృషి అవసరమని వివిధ రాష్ట్రాల శాస్త్రవేత్తలు, అధికారులు ఉద్ఘాటించారు.కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలో కోచి కేంద్రంగా పనిచేస్తున్న డైరెక్టరేట్ ఆఫ్ క్యాష్యూ నట్ అండ్ కోకో డెవలప్‌మెంట్(డీసీసీడీ), ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ సంయుక్తంగా బుధవారం విజయవాడలోని హోటల్ పార్క్ ఎన్‌లో కోకో పంటపై భాగస్వామ్య పక్షాల సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో డీసీసీడీ డైరెక్టర్ డా. ఫెమీనా, ఏపీ ఉద్యాన శాఖ డైరెక్టర్ డా. కె.శ్రీనివాసులుతో పాటు రైతులు, వివిధ రాష్ట్రాల శాస్త్రవేత్తలు, మార్కెటింగ్ ఏజెన్సీలు, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొని కోకోకు సంబంధించి విత్తు నుంచి విక్రయం వరకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నాణ్యమైన మొక్కల ఉత్పత్తి (హైబ్రిడ్లు, క్లోన్లు), పంట ఉత్పత్తి డిమాండ్, సరఫరా సమస్యలు, నాణ్యమైన బీన్స్ ఉత్పత్తి, విలువ జోడింపు, పంట కోత అనంతర నిర్వహణ, కోకో అభివృద్ధికి సమగ్ర వ్యూహాలు తదితరాలపై మేధోమథనం జరిపారు.

సదస్సులో ఏపీ ఉద్యాన శాఖ డైరెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ డా. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయరాయిలో అధిక నాణ్యతగల మొక్కల ఉత్పత్తికి కోకో క్లోనల్ ఆర్చర్డ్ ఏర్పాటుచేసినట్లు వివరించారు. కోకో సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ఉద్యాన శాఖ, డా. వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీతో కలిసి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కోకో పంట విస్తరణకు, బీన్స్ ఆరబోత, ఫెర్మెంటేషన్ ప్యాక్ హౌస్‌లు, చాక్లెట్ల ఉత్పత్తికి కోకో పౌడర్ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ఉద్యానశాఖ రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధాన కోకో ఉత్పత్తి రాష్ట్రంగా ఉందని.. 30,552 హెక్టార్ల విస్తీర్ణంలో సాగవుతూ 12,135 మెట్రిక్ టన్నుల డ్రైడ్ బీన్స్ వార్షిక దిగుబడి నమోదవుతోందని వివరించారు. ముఖ్యంగా ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, కోనసీమ, కాకినాడ, కృష్ణా, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కోకోను రైతులు సాగుచేస్తున్నారన్నారు. విస్తీర్ణం, ఉత్పాదకత పరంగా ఏలూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉన్నట్లు తెలిపారు. కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల్లో కోకో విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏటా 5 వేల హెక్టార్లలో కోకో పంట విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న కోకో బీన్స్ ప్రపంచంలోనే అత్యుత్తమైన ఘనా బీన్స్‌తో సమానంగా నాణ్యతను కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. కోకో అంతరపంటతో రైతులకు రూ. 75 వేల మేర అదనపు ఆదాయంతో పాటు ప్రధాన పంట ఉత్పాదకత కూడా పెరుగుతోందని వివరించారు.రైతుల నైపుణ్యాలను మెరుగుపరచడం, అధిక నాణ్యత గల కోకో బీన్స్ ఉత్పత్తికి చేయూతనందించడం, పంట దశనుబట్టి విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడంపైనా ప్రత్యేక దృష్టి అవసరమని వక్తలు స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నిర్వహణ, గ్రాఫ్టింగ్ టెక్నిక్స్, ఆర్టిఫీషియల్ పరాగ సంపర్కం, కొబ్బరి, ఆయిల్‌పామ్‌తో పాటు జీడితోటల్లోనూ కోకో సాగుకు అనుకూల పరిస్థితులు తదితరాలపైనా డీసీసీడీ డైరెక్టర్ డా. ఫెమీనా ఆధ్వర్యంలో విలువైన చర్చ జరిగింది.

సమావేశంలో రాష్ట్ర ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్లు ఎం.వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, హరినాథ్‌రెడ్డి, సహాయ సంచాలకులు సుధ, ఐకార్ సైంటిస్ట్ డా. ఎస్. ఎలైన్ అఫ్సారా, డా. వైఎస్ఆర్‌హెచ్‌యూ రీసెర్చ్ డైరెక్టర్ డా. ఎం.మాధవి, మాండలీజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోకో ఆపరేషన్స్ మేనేజర్ రాజేష్ రామచంద్రన్, క్యాంప్కో లిమిటెడ్ (మంగళూరు) ఎండీ డా. బీవీ సత్యనారాయణ, కోకో ట్రెయిట్ (చెన్నై) నితిన్ చోర్దియా, ఎన్‌టీఆర్ జిల్లా ఉద్యాన అధికారి డా. పి.బాలాజీ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## బీసీలకు కవచం బీసీ రక్షణ చట్టం

రాష్ట్ర మంత్రులు వెల్లడి-బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై మంత్రుల సమావేశం

-పాల్గొన్న 8 మంది బీసీ మంత్రులు, హోం మంత్రి అనిత




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్నఅన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్ లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివి ధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో 8 మంది రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ముందుగా బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత...మంత్రులకు వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి... బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలను అమలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాలను అమలుకు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగానే బీసీ మంత్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించిన చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టం రూప కల్పనలో న్యాయ నిపుణులు, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, చట్టాన్ని పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఇందుకోసం ఇతర చట్టాలను అధ్యయనం చేయాలన్నారు. మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ, జగన్ హయాంలో బీసీలపై జరిగిన దాడులను చూసి. వెనుకబడిన తరగతుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకున్నారన్నారు. చట్టం రూపకల్పనలో సెక్షన్లు, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో బీసీల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, చట్టం రూపకల్పనలో వినియోగించాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, చట్టం బీసీలకు రక్షణ కవచంలా ఉండాలన్నారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో మరిన్ని పర్యాయాలు సమావేశాలు నిర్వహించాలన్నారు. అంతకు ముందు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ మాట్లాడుతూ, బీసీల్లో ఎన్ని ఉప కులాలు ఉన్నాయి..వాటికి రిజర్వేషన్ల అమలు తీరుతెన్నులను వివరించారు. బీసీ రక్షణ చట్టంతో బీసీల్లో తీవ్రంగా వెనుబడిన కులాలకు మేలు కలుగుతుందన్నారు. వచ్చే సమావేశంలో న్యాయ నిపుణులు సలహాలు తీసుకుని పూర్తి వివరాలతో హాజరుకావాలని బీసీ సంక్షేమ అధికారులకు మంత్రులు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణమోహన్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు మాధవీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అది 'క్లీన్ చిట్' కాదు. బాబు మెడకు బిగుస్తున్న ఉచ్చు

వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి

ఈ కేసులో నిందితులకు ఆస్తులు ఎలా వచ్చాయి?

ఆ ఆస్తులకు డబ్బులు ఇచ్చింది చంద్రబాబుగారు కాదా?

13 చోట్ల సంతకం పెట్టి రూ.371 కోట్లు విడుదల చేయలేదా?

సీఎం సంతకం లేకుండా ప్రభుత్వ సొమ్ము ఎలా బయటకు వెళ్లింది?

ఆయన సంతకంతోనే ప్రభుత్వ సొమ్ము బయటకు పోయింది



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

స్కిల్‌స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తుతో చంద్రబాబు మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుంటే.. తనకు ఈడీ క్లీన్‌చిట్ ఇచ్చి పూలదండలు వేసినట్లు ఆయన ప్రచారం చేసుకుంటున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి చురకలంటించారు. ఆ కేసులో తాజాగా రూ.23.54 కోట్ల ఆస్తులను అటాచ్ చేస్తే.. దాన్ని తప్పుదోవ పట్టిస్తూ, ఈడీ చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చిందని టీడీపీ, ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూస్తుంటే అంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉండదని ఆయన ఎద్దేవా చేశారు. స్కిల్ స్కామ్‌లో ఈడీ దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుందన్న ఆయన, అందుకు ఆస్తుల అటాచ్‌మెంట్‌ను ఉదహరించారు. ఈ కేసులో చంద్రబాబును ముద్దాయిగా ఈడీ గుర్తించిందని తెలిపారు.

చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కడుతున్నారని, ఈడీ అటాచ్‌మెంట్ రాగానే వణికిపోతున్నారని, అందుకే ఈడీ ప్రెస్‌నోట్‌లో క్లీన్‌చిట్ విషయం లేకపోయినా, తనకు కేసులో క్లీన్‌చిట్ ఇచ్చారని ప్రచారం చేసుకుంటున్నారని సతీష్‌రెడ్డి గుర్తు చేశారు. 'చంద్రబాబు తనకు తాను సొంతంగా క్లీన్‌చిట్ ఇచ్చుకుంటే సరిపోతుందా?' అని నిలదీశారు.


అసలు ఈ వ్యవహారంలో నిందితులకు ఆ ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించిన సతీష్‌రెడ్డి.. ఆ ఆస్తులకు డబ్బులు ఇచ్చింది చంద్రబాబుగారు కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబుగారు 13 చోట్ల స్వయంగా సంతకం పెట్టి రూ.371 కోట్లు విడుదల చేయడం నిజం కాదా? అని నిలదీశారు. చంద్రబాబు సంతకం లేకుండా ప్రభుత్వ సొమ్ము ఎలా బయటకు వెళ్లింది?. మరి ఆయన సంతకంతో ప్రభుత్వ సొమ్ము బయటకు పోయినప్పుడు, చంద్రబాబు నేరస్తుడు కాకుండా పోతాడా?. అలా బయటకు వెళ్లిన సొమ్మును దారి మళ్లించిన మాట వాస్తవం కాదా?. అంటే దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు కాదా?. ఇన్ని ఆధారాలు చాలా స్పష్టంగా ఉంటే, మరోవైపు కేసును ఈడీ దర్యాప్తు చేస్తుంటే.. క్లీన్‌చిట్ ఇచ్చిందని ఎలా చెప్పుకుంటారు?. అని సతీష్‌రెడ్డి గట్టిగా నిలదీశారు.

సీమెన్స్ ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిని షెల్ కంపెనీల ద్వారా బోగస్ ఇన్‌వాయిస్‌లు సృష్టించి.. 'డిజైన్‌టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్' (డీటీఎస్‌పీఎల్) ఎండీ వికాస్ వినాయక్ ఖండేల్కర్, సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మాజీ ఎండీ సౌమ్యాద్రి శేఖర్ బోస్, అతని అనుచరులు ముకుల్ చంద్ర అగర్వాల్, సురేష్ గోయల్ దారి మళ్లించారని ఈడీ తన నోట్‌లో పేర్కొన్న విషయాన్ని సతీష్‌రెడ్డి గుర్తు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా మరోసారి ఆస్తులు అటాచ్ చేశారని తెలిపారు. అయినా ఈడీ తనకు క్లీన్‌చిట్ ఇచ్చిందని చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారని ఆక్షేపించారు.

'ఒకవేళ చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇస్తే కోర్టులు ఇవ్వాలే తప్ప, అసలు విచారణ పూర్తి కాకుండానే క్లీన్ చిట్ వచ్చిందని ఎలా చెప్పుకుంటారు' అని ఆయన ప్రశ్నించారు. మొత్తం రూ.371 కోట్ల ప్రభుత్వ సొమ్మును చంద్రబాబు డొల్ల కంపెనీల ద్వారా దారి మళ్లించి తిరిగి తన ఖజానాకు మళ్లించుకున్నారని, ఈడీ దర్యాప్తులో కూడా అదే కచ్చితంగా తేలుతుందని సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఇదో చారిత్రక ఘట్టం

- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
- బుట్టాయిగూడెం మండలంలో 4 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ..



ప్రజాభూమి, బుట్టాయిగూడెం

రాష్ట్రవ్యాప్తంగా పల్లెపండుగ పేరుతో ఒకేసారి రికార్డు స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు.రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ పల్లెపండుగలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్లతో 30,000 పనులను చేపట్టనుందన్నారు. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకేసారి నిర్వహించనున్నారు, ఇది గ్రామీణ అభివృద్ధికి పెద్ద దోహదం చేసే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు ,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగ కృష్ణ ,జిల్లా కార్యదర్శి గడ్డమును రవికుమాం,మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు , ఎంపీడీఓ ,ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కల్పించినతహశీల్దార్

ప్రజాభూమి, వేలేరుపాడు



2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతి యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ డి వి సత్యనారాయణ కోరారు. బుధవారం ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ జనవరి 1. 2025 వ తేదీ నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తమ రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ మరియు వయసు ధృవీకరణ పత్రములతో కొత్త ఓటు హక్కు కొరకు దరఖాస్తులను బూత్ లెవెల్ అధికారులకు గాని, ఆన్ లైన్ ద్వారా సమర్పించవలసిందిగా తెలియజేశారు. కొత్త ఓటర్ల ముసాయిదా జాబితా అక్టోబర్ 29న ప్రచురింపబడుతుందని. తదుపరి పోలింగ్ బూత్ ల యందు ప్రత్యేక ప్రచారం కూడా బూత్ స్థాయి అధికారుల ద్వారా నిర్వహించబడునని, తుది ఓటర్ల జాబితా జనవరి 6- 2025 తేదిన ప్రచురించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు భుజగం, కంప్యూటర్ ఆపరేటర్ విజయ చంద్రారావు, కళాశాల సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ రెవిన్యూ సహాయకులు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు కేతవరం విద్యార్థి ఎంపిక

ప్రజాభూమి,టి.నరసాపురం



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఏలూరు ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన యోగాసన పోటీలలో బాలుర అండర్ -14 విభాగంలో టీ.నర్సాపురం మండలం కేతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి పంతగాని ధనుష్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఎం.వి. అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యందు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎంపికైన విద్యార్థి త్వరలో నెల్లూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. విద్యార్థికి తర్ఫీదు ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.రమేష్ ని మరియు యోగఇన్స్ట్రక్టర్ వెంకటేశ్వరరావుని ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గంటా బుజ్జి బాబు,పలువురు గ్రామస్తులు,తల్లిదండ్రులు అభినందించారు.

## వైసిపి రౌడీల గుండాల ఆగడాలను సహించేది లేదు శాసనసభ్యులు వనమాడి కొండబాబు



ప్రజాభూమి, కాకినాడ

కాకినాడ నగర ప్రజలు వైసిపి పార్టీని చీకొట్టి తరిమికొట్టిన వైసిపి గుండాల రౌడీలలో మార్పు రాలేదని, వైసిపి రౌడీల గుండాల ఆగడాలను సహించేది లేదని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. దుమ్ములపేట ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సీరం చిన్నా, కోండ్రు తాతారాలపై వైసిపి నాయకులు మారణాయులతో అర్ధరాత్రి దాడి చేయడంతో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బుధవారం వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ నగరాన్ని గుండాలు రౌడీలు పాలనగా తయారు చేశారని, ప్రభుత్వం మారిన వారిలో గూండాల సంస్కృతి మారలేదని, సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ సమాచారాన్ని పోస్ట్ చేస్తున్నారని సీరం చిన్న, కోండ్రు తాతరావు లపై గత వైసిపి ప్రభుత్వం అనేక అక్రమ కేసులు బనాయించి వేధించడం జరిగిందని, నేడు జగన్ రెడ్డి గత పాలనలో చేసిన ఆగడాలను అక్రమాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని కక్షగట్టి అర్ధరాత్రి సమయంలో వైసిపి గూండాలు పేర్ల దుర్గారావు, వాసుపల్లి కృష్ణ, పేర్ల వెంకటేష్, దాసరి సతీష్, తిరిది నూకరాజు కొంతమంది అనుచరులతో కలిసి సిరం చిన్న, కొండ్రు తాతారావు లను అర్ధరాత్రి సమయంలో మారణాయుధాలతో దాడి చేసి చంపే ప్రయత్నం చేయగా చుట్టుపక్కల ప్రాంతాల వారు చేరుకోవడంతో పరారయ్యారని, సీరం చిన్న కొండ్రు తాతారావులకు తలకు తీవ్ర గాయాలయ్యాయని, కాకినాడ నగరంలో హత్య రాజకీయాలకు ప్రేరేపిస్తున్న వైసిపి నాయకులపై పోలీసు శాఖ వారు కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, ఏరిపిల్లి రాము, కోమటి మసేనమ్మ, కోమటి నూకరాజు, చోడిపిల్లి ప్రేమనందం, ఎరిపిల్లి సత్తిబాబు, అర్జల్ల దాసు, తిరిది ఎల్లయ్యమ్మ, దూడపావని, తదితరులు పాల్గొన్నారు.



# డిజె సౌండ్ సిస్టం నిషేధించాలని ఫ్రీ లిటిగేషన్ కేసు దాఖలు

### ప్రతివాదులకు నోటీసులు పంపించిన న్యాయమూర్తి

ప్రజా భూమి,ఏలూరు జిల్లా

డీజే సౌండ్ సిస్టం వల్ల విపరీతమైన శబ్ద కాలుష్యం వ్యాప్తి చెంది ప్రజలు ప్రజల మానసిక స్థితి దెబ్బతింటుందని, వెంటనే డీజే సౌండ్ సిస్టమ్ ను జిల్లా వ్యాప్తంగా నిషేధించాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు ఏలూరు జిల్లా కోర్టులో ఫ్రీ లిటిగేషన్ కేసుగా దాఖలు చేశారు. ఈ పిటిషన్ పరిశీలించిన డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారు ప్రతివాదులైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి, ఏలూరు కార్పొరేషన్ కమిషనర్లకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 21వ తేదీన డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కోర్టుకు హాజరుకావాలని న్యాయమూర్తి వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు మాట్లాడుతూ ఈ డిజె సౌండ్ సిస్టమ్ 5 నిమిషముల పాటు వింటే 50 నుండి 70 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దం వస్తుందని అది ఒక వ్యక్తి యొక్క గుండెను ప్రభావితం చేస్తుందన్నారు. అలాగే వ్యక్తి యొక్క గుండెపై హానికరమైన ప్రభావం చూపుతుందిని, 60 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని వినినట్లయితే మనుషులు వినికిడి శక్తిని కూడా కోల్పోతారన్నారు. ఈ అధిక డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని ఉపయోగించడం వల్ల వ్యక్తి యొక్క రక్తప్రసరణపై కూడా ప్రభావం చూపుతుందన్నారు.

ఏలూరు నగరంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రారంభోత్సవాలకు, ఊరేగింపులకు, జాతర్లకు, గ్రామోత్సవాలకు, వివిధ ఫంక్షన్లకు డిజె సౌండ్ సిస్టమ్ను ఉపయోగించడం వల్ల విపరీతమైన శబ్ద కాలుష్యం వెదజల్లుతుందన్నారు. డీజే సౌండ్ సిస్టం వల్ల విలువడే అధిక శబ్దం వల్ల ప్రజలు గుండె జబ్బుల బారిన పడుతున్నారని, తెలియని పరిస్థితిలో మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రక్త ప్రసరణపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని, వినికిడి లోపం ఏర్పడుతుందని, వృద్ధులు, హృద్రోగులు, చిన్నపిల్లలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. డీజే సిస్టంలో భారీ వాహనాల్లో ఉంచి ఒక చోట నుంచి మరోచోటకు భారీ శబ్దాలతో తరలించడం కారణంగా ఎలక్ట్రికల్ వైర్లు తగిలి పలువురు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని చెప్పారు. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందన్నారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తున్న డీజే సౌండ్ సిస్టమ్ ను జిల్లా వ్యాప్తంగా నిషేధించాలని లీగల్ సర్వీస్ అథారిటీ కోర్టులో ఫ్రీ లిటిగేషన్ కేసు దాఖలు చేసినట్లు న్యాయవాది చిక్కా భీమేశ్వరావు తెలిపారు.

## శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక..

### రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తాం.. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్..

ప్రజా భూమి, కామవరపుకోట/లింగపాలెం



పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం లింగపాలెం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు శంకుస్థాపనలను అధికారులు మరియు కూటమి నేతలతో కలసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చింతలపూడి ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారం చేపట్టిన వందరోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. ఒక పండుగ వాతావరణాన్ని గ్రామ గ్రామాన తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రకటించారు. చింతలపూడి నియోజకవర్గమైన నాలుగు మండలాల్లో. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి బిజెపి జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీజీహెచ్ సమగ్రాభివృద్ధికి చర్యలు

### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజాభూమి, కాకినాడ



ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఓపీ బ్లాకు వద్ద ఓపీ రిసిప్ట్ ఇచ్చే విధానాన్ని జీజీహెచ్ వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ పేరు నమోదు చేసుకునేందుకు వచ్చినవారితో ఎక్కడ నుంచి, ఎందు నిమిత్తం ఆస్పత్రికి వచ్చారు, ఓపీ నమోదు చేసుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అక్కడ ఉన్న ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు.



అనంతరం ఎమర్జెన్సీ వార్డు ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఎంఆర్ఐ యూనిట్, ఎక్స్ రే యంత్రాల పనితీరు, కాన్సర్ విభాగంలో రేడియేషన్, కిమోథెరపీ చికిత్సల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డులలో మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రతిరోజు ఫోటోలు పంపించాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం న్యూరో సర్జరీ, న్యూరో మెడిసిన్ విభాగాలను పరిశీలించి అవసరమైన పరికరాలు, సిబ్బంది ఖాళీల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నరాల బలహీనతను గుర్తించేందుకు అవసరమైన ఎన్.సీ.ఎస్, ఈఈజీ యంత్రాల అవసరతను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, న్యూరో వైద్య సిబ్బంది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాథ్ ల్యాబ్, ట్రామాకేర్ యూనిట్లలో అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గుండె జబ్బుల చికిత్స విభాగం తదితర విభాగాలను పరిశీలించి, వివిధ వార్డుల్లోకి అవసరమైన యంత్ర పరికరాలు, సిబ్బంది ఖాళీల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఓటీ మిషన్లు, లైట్స్, ఓటీ బెడ్స్, ఏసీ, ఆపరేషన్ థియేటర్ లోని ఇతర పరికరాలు, లిఫ్ట్ సౌకర్యం, సిబ్బంది అవసరతను వివిధ విభాగాల వైద్యాధికారులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పేరుగాంచిన ఆసుపత్రులలో కాకినాడ జీజీహెచ్ ఒకటని అన్నారు. ఇటీవలే యూఎస్ కు చెందిన వైద్య బృందం క్యాన్సర్ సంబంధించిన ప్రత్యేక శిబిరాన్ని ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు. జిజిహెచ్ లో అనేక పనులకు సంబంధించి చొరవ తీసుకునే లక్ష్యంతో నేడు జీజీహెచ్ లోని కొన్ని విభాగాలను ఈ సందర్భంగా పరిశీలించి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఉభయగోదావరి జిల్లాలకు ఆరోగ్యపరంగా ఉత్తమ సేవలు అందిస్తున్న జిజిహెచ్ ను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జీజీహెచ్ కు సంబంధించి ప్రాథమికంగా సర్జరీలు నిర్వహించడానికి, రోజువారీ చికిత్సలు అందించడానికి అవసరమైన యంత్ర పరికరాలు, ఓటీ బెడ్స్, లైట్స్, వెంటిలేటర్స్, ఎక్స్ రే మిషన్, ఏసీ, ఆపరేషన్ థియేటర్లు, అవసరమైన సిబ్బంది వివరాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ వివరాలన్నిటిని సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.పీ.శ్రీనివాసు, ఆర్ఎంవో డా అనిత, ఎమర్జెన్సీ, ఆర్థోపెడిక్ విభాగాల అధిపతులు డా.కె. సత్యవాణి, డా. విఠల్ ఇతర విభాగల అధిపతులు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నరాజు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి గ్రామంలో ఉత్సాహపరితంగా సిపిఎం మహాసభ



ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామం వద్ద బుధవారం సిపిఎం పార్టీ మహాసభ ఉత్సాహభరితంగా జరిగింది. జరిగిన ఈ శాఖ మహాసభలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని, ముందుగా పార్టీ జెండాను సీనియర్ కామ్రేడ్ మాజీ సర్పంచ్ పులి ధర్మరాజు ఎగరవేశారని, అనంతరం అమర వీరులకు నివాళులర్పించి మహాసభ ప్రారం భించడం జరిగిందని సిపిఎం నాయకులు పూనం సత్యనారాయణ, సోయం చిన్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే ప్రభుత్వాలు వారికి గ్రామాలు ఖాళీ చేయించే నాటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి నష్టపరిహారం ఇవ్వడంలో జాప్యం దేనికని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముంపు ప్రాంతాలు చెప్పి అభివృద్ధి పనులు ఆపటం సరైనది కాదని, పునరావాసం కల్పించే వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు రోడ్లు డ్రైన్లు లాంటి ప్రజలకు నిత్య అవసరమైన సౌకర్యాలు కూడా కల్పించకుండా తప్పుకోవడం అంటే ఈ ప్రభుత్వాలు నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని వారు పేర్కొన్నారు. ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఉన్న శ్రీరామగిరి డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, వారికి తక్షణమే అన్ని ప్యాకేజీలు ఇవ్వాలని, పునరావాస కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, భూ నష్టపరిహారం ఇవ్వని వారికి ఇవ్వాలని, ఉపాధి కార్మికులకు పే స్లిప్పులు ఇవ్వాలని మహాసభలో తీర్మానాలు చేయడం జరిగిందని అన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా ఆత్మకూరి కాంతారావును సభ్యులందరూ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, పార్టీ మండల నాయకులు పంకు సత్తిబాబు, పులి సంతోష్ కుమార్, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, తోడం.రాజు, సుబ్బారావు, సోడి.మల్లయ్య, గోంది.దారయ్య, గుండిపూడి లక్ష్మణరావు, కమ్మచిచ్చు సత్య నారాయణ, పులి చందర్రావు, నాలారపు చందర్రావు, దారోగిబాబు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నెర్రిబోయిన రాజుపాల్గొన్నారు.



## రహదారులన్నీ గోతులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం

విఆర్ పురం మండలంలోని వరదలు మూడుసార్లు రావడంతో రహదారులన్నీ గోతులపడి వాహనాలు తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని రెండో భద్రాద్రి శ్రీ రామగిరి పుణ్యక్షేత్రమైన గ్రామం వెళ్లాలంటే రహదారి పూర్తిగా పాడై పోయిందని పాపికొండలు వెళ్లే యాత్రికులు ప్రతి ఒక్కరు శ్రీరామ్ గిరి శ్రీ రాముని దర్శనం చేసుకొని అప్పుడు పాపికొండలు ప్రయాణిస్తారని ప్రభుత్వం పోలవరం ముంపు పేరు చెప్పి అభివృద్ధి ఆపేసిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. తోటపల్లి నుండి సీతంపేట వెళ్లే మధ్యలో వంతెన వరదలకు కృంగి పోవటంతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇరు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం సర్వసూపి పాత వంతెన స్థానంలో కొత్త వంతెన మంజూరు చేసి నిర్మించాలని పాడే పోయిన రోడ్డును కొత్తగా నిర్మించాలని గ్రామాలను ముంపులో భాగంగా చూడొద్దని లేదంటే పోలవరం ప్యాకేజీ ఇచ్చి అన్ని వసతులు కల్పించి ఇక్కడ నుంచి తరలించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పేద విద్యార్థినీ విద్యార్థులకు నిరుద్యోగ యువతీ యువకుల కోసం

## వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వీడియో మిత్రులతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం త్వరలో డి ఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేయనుంది... దానికి అనుగుణంగా పిఠాపురం నియోజకవర్గంలో పేద విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకుల కోసం "వర్మాస్ కావ్య ఫౌండేషన్" ద్వారా పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అధ్యక్షతన, డి ఎస్ సిలో ఎస్ జి టి అభ్యర్థులకు కోచింగ్ సెంటర్ ను కాకినాడ శ్రీ బ్రహ్మాస్ కోచింగ్ సెంటర్ వారి ద్వారా ఉచిత డి ఎస్సి కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. సీట్లు పరిమితం కావునా పిఠాపురం నియోజకవర్గంలోని ఎస్ జి టి అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి. క్లాసులు కోసం పేర్లు నమోదు చేయు స్థలం పిఠాపురం రాజావారి కోటలో, అంజనా కాలేజీ పక్కన గల తెలుగుదేశం పార్టీ కార్యలయంలో.సంప్రదించవలసిందిగా చెప్పారు .

మొబైల్ నంబర్స్: 8978869999. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకర్రావు నల్ల శ్రీను కౌన్సిలర్లు నగేష్ కోళ్ల బంగారు బాబు రాయుడు శ్రీను గొర్ల స్వామి పట్టా గణేష్ శ్రీను రాజా రామకృష్ణ కేశవరపు కృష్ణ సుబ్రహ్మణ్యం సత్తిబాబు గొర్ల తదితరులు పాల్గొన్నారు

## 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసిన పోలీసులు

ప్రజా భూమి జగ్గంపేట



పెద్దాపురం SDPO శ్రీహరి రాజు ఆదేశాలు మేరకు జగ్గంపేట మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకూడదు అనే ఉద్దేశం తో జగ్గంపేట సి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారున రహస్యంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఉదయం తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో సుమారు 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.సారా తయారీ సామాగ్రిని ధ్వంసం చేశారు. సారా తయారీ పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని,అతనిపై కేసు నమోదు చేశారు.

## పుష్యమి నాగ సాయి ఛాంపియన్‌షిప్‌కి ఎంపిక

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగానికి చెందిన జి పుష్యమి నాగ సాయి 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో పాల్గొనుటకు ఎంపిక కావడం విశేషం. ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలు గుంటూరు లోని నాగార్జున విశ్వవిద్యాలయం లో జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-చాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి ఎంపికైన విద్యార్థి ని జి పుష్యమి నాగ సాయి అభినందించి మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ప్రదర్శన తో విజేతగా నిలవాలని అన్నారు.

## అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిల్స్ పట్టివేత

ప్రజా భూమి గండేపల్లి



జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం సింగరంపాలెం గ్రామ శివారున అక్రమంగా విక్రయిస్తున్న 14 మద్యం బాటిల్లు పోలీసులు పట్టుకున్నారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్సై యు వి శివనాగ బాబు, వారి సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అల్లుమల్ల బాబీని సస్పెండ్ చేసిన కిర్లంపూడి మండల టిడిపి పార్టీ

ప్రజా భూమి, కిర్లంపూడి,



కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరియు 205వ బూత్ ఇన్చార్జ్ అల్లుమళ్ళ నారాయణరావు అనే బాబీ అను వ్యక్తి తెలుగుదేశం పార్టీ విధానాలకు మరియు పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడం వలన క్రమశిక్షణ చర్యలలో భాగంగా జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు అల్లమళ్ళ నారాయణరావు అనే బాబీని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా చదరం చంటిబాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలని,కానీ కొంతమంది కార్యకర్తలు పార్టీకి నష్టం వాటిల్లే విధంగా వ్యవహారించడం వల్ల పార్టీ నిర్ణయం మేరకు సస్పెండ్ చేయడం జరిగిందని మీడియాకి తెలిపారు.

## చిలుకూరి రాంకుమార్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా భూమిప్రత్తిపాడు/ ఏలేశ్వరం,



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ఇంచార్జ్ రావూరి సుధ, జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం రూరల్ మండల భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ గొడుగు నల్లబ్బాయి క్రియాశీలక సభ్యత్వ పుస్తకం అందించడం జరిగింది.గొడుగు నల్లబ్బాయి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం 20వ తారీకు వరకు పొడిగించారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈ 8800002024 యొక్క నెంబర్ కి చరవాణి ద్వారా మిస్డ్ కాల్ చేయాలని ఆయన తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో రంబాల వెంకటేశ్వరరావు,జిల్లా జీఎస్ లు గండి కొండలరావు,మట్టా మంగరాజు,దాట్ల సూర్యనారాయణ రాజు, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు కూరాకుల రాజా,ఏనుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## తొండంగి మండలంలో పల్లె పండుగ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు

ప్రజా భూమి తుని





గెలిచిన 120 రోజుల్లోనే పల్లె పల్లెఅభివృద్ధి బాటలు నేర్చుకుంటున్నాయంటూ పల్లె పండుగ ప్రగతికి అండా జాతరను సంబరంగా జరుపుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు తుని నియోజకవర్గంలో పల్లె పండుగ... ప్రగతికి అండా నినాదం మార్మోగుతుంది. ఎమ్మెల్యే యనమల దివ్య నేతృత్వంలో అభివృద్ధి పనులు దౌడు పట్టాయి.ఇవాళ తొండంగి మండలంలో పల్లె పండుగ ప్రగతికి అండా జాతర అట్టహాసంగా జరిగింది.మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన శృంగవృక్షం,పాత చోడిపిల్లిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య, సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి విచ్చేశారు.తొలుత శృంగవృక్షం విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం 15 లక్షల రూపాయలతో ప్రతిపాదించిన సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు.స్థానిక నాయకులు దూలం అప్పారావు, దూలం సుబ్బారావు,జువ్వల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాత చోడిపల్లిపేట వెళ్ళిన ఎమ్మెల్యే యనమల దివ్య కు కోన ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అడుగడుగునా నీరాజనాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం 8లక్షల రూపాయలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.తుని నియోజక వర్గంలో గ్రామీణాభివృద్ధికి బాటలుపరుస్తు న్నామని ఎన్ఆర్జీఎస్ నిధులు గ్రామగ్రామాన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏవీ నగరంలో రక్షిత మంచినీటి పథకాన్ని సీనియర్ నాయకులు యనమల రాజేష్, యనమల రాజేష్‌లతో ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రజలకు శ్రేష్ఠమైన త్రాగునీరు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు, కాలిబోయిన చంద్రరావు, చందక చిన అప్పారావు, చొక్కా మహంకాళి,యాదాల రామకృష్ణ, బంటుపల్లి అన్వేష్, దూలం మురళి పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గండేపల్లి.



బుధవారం గండేపల్లి మండలంలో పలు గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ను శంకుస్థాపనలు చేశారు. ముందుగా మురారి గ్రామంలో రూ. కోటి 50 లక్షలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి గండేపల్లి గ్రామంలో రూ.30 లక్షలు, మల్లేపల్లి గ్రామంలో రూ.40 లక్షలు, సుబ్బయ్యమ్మ పేట గ్రామంలో రూ.10లక్షలు ఉప్పలపాడు గ్రామంలో రూ.25 లక్షలు రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం నకు భూమిపూజ చేసి శిలా పలకాలను ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లలో అందించాలని పల్లె పండుగ కార్యక్రమం తీసుకుని ఈరోజు గ్రామీణ అవసరాలు తీర్చాలనే ఉద్దేశంతో ప్రణాళికా బద్ధంగా అభివృద్ధిని కూడా అందించాలని ఈ పల్లె పండుగ కార్యక్రమం తీసుకుని పండగ వాతావరణం లో నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కిందన్నారు. ఇవన్నీ కేవలం మూడు నెలల కాలంలోనే సాధ్యపడ్డాయని భవిష్యత్తులో రాష్ట్రంలో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందని దీపావళికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించేపథకాన్ని ప్రారంభిస్తామని అంచలంచెలుగా ప్రజలందరికీ సూపర్ సిక్స్ పథకాలన్నీ అందిస్తామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు,పరిమి బాబు,కందుల చిట్టిబాబు,కుంచే రాజా, జాస్తి వసంత్,యలమాటి కాశి,అడబాల భాస్కరరావు,అడబాల ఆంజనేయులు,బోండా శ్రీనుబాబు జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జగ్గంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వివరించారు. అనంతరం చంద్రబాబుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని ఏలేరు వరద బాధితులకు మీరు అందించిన సహాయం వారి మోములలో చిరునవ్వులు చిందయని అదేవిధంగా పల్లె పండుగ కార్యక్రమం గోకవరం మండలం నిర్వహించడం జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జగ్గంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వివరించారు. అనంతరం చంద్రబాబుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని ఏలేరు వరద బాధితులకు మీరు అందించిన సహాయం వారి మోములలో చిరునవ్వులు చిందయని అదేవిధంగా పల్లె పండుగ కార్యక్రమం గోకవరం మండలం నిర్వహించడం జరిగిందని బుధవారం నుండి గండేపల్లి మండలంలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చంద్రబాబుకు తెలియజేశారు. చంద్రబాబు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేస్తున్న కార్యక్రమాలను చూసి నెహ్రూకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాలను చూసి నెహ్రూకు అభినందనలు తెలియజేశారు.

## యల్లమిల్లి లో పొలం పిలుస్తోంది

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండలం వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుములు పంటలో పూత దశలో మారుక మచ్చలు పురుగు చేసే నష్టం మరియు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ ఉదయ్, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ కళాశాలలో సాధన 2కె 24 పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సాధన 2కె24 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ జవహర్లాల్ నెహ్రూ టెక్నోలోజికల్ యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ మురళీ కృష్ణ చేతుల మీదుగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో నిర్వహిస్తున్న హ్యాక్ తాన్ ప్రోగ్రాంతో విద్యార్థుల యొక్క కోడింగ్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ,డైరెక్టర్ అఖిలేష్, బీటెక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డిప్లొమా ప్రిన్సిపల్ వైవిఎన్ రాజశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్‌స్టేట్ తో ఆదిత్య అవగాహన ఒప్పందం



ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో బుధవారం అకడమిక్ సహకారాన్ని ప్రోత్సహించడానికి యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్‌స్టేట్‌తో ఆదిత్య విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.ఈ ఒప్పందం ద్వారా విద్య, పరిశోధన మరియు సాంస్కృతిక మార్పిడిలో అంతర్జాతీయ సహకారం మరియు సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో యూఎస్ఏ లోని సౌత్ కరోలినాలోని స్పార్టన్‌బర్గ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్‌స్టేట్ తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రోఛాన్సలర్ డా, ఎం సతీష్ రెడ్డి తెలిపారు. ఈ ముఖ్యమైన భాగస్వామ్యం రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు,ద్వంద్వ డిగ్రీ సమర్పణలు,జంట కార్యక్రమాలు మరియు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యాపరమైన సహకారాన్ని మెరుగుపరచడం,విద్యార్థి, అధ్యాపకుల మార్పిడిని సులభతరం చేయడం, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు ప్రోత్సహించడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని డా సతీష్ రెడ్డి తెలిపారు.



సూరంపాలెంలో ఆదిత్య విశ్వ విద్యాలయంలో రెండు విశ్వ విద్యా లయాలకు చెందిన నాయకత్వ బృందాలు హాజరవడంతో అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

## గోకవరంలో రోడ్డు లో ఉన్న బ్రాందీ షాపును వెంటనే తొలగించాలి

### పిడిఎస్‌యు విజృంభణ డిమాండ్

ప్రజా భూమి, జగ్గంపేట




కాకినాడ జిల్లా జగ్గంపేట గోకవరంలో రోడ్డుని ఆనుకొని ఉన్న బ్రాందీ షాపును తొలగించి, రోడ్డుకి దూరంగా పెట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు విజృంభణ) ఆధ్వర్యంలో బుధవారం నాడు గోకవరం రోడ్లో జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ పాల్గొని మాట్లాడుతూ పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం అంగరంగ వైభవంగా బ్రాందీ షాపులకు టెండర్లు వేయడం అందరికీ తెలిసిన విషయమే. ప్రస్తుత ప్రభుత్వం విద్యాలయాలపై దృష్టి పెట్టకుండా మద్యం షాపులపై దృష్టి పెడుతుందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం జగ్గంపేట గోకవరం రోడ్డు గతంలో కన్నా ఇప్పుడు జనాభా పెరుగుదల, ఇళ్ల నిర్మాణం, కాలేజీలు, స్కూలు, హాస్టలు అభివృద్ధి చెందుతున్నాయని,కాబట్టి మహిళలు, విద్యార్థినిలు అదే రోడ్లో నడుచుకుంటూ వెళ్తున్నారు.అక్కడ బ్రాందీ షాపు రోడ్డుని ఆనుకొని ఉండటం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. దీనివల్ల అనేక ప్రమాదాలు ,సంఘటనలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ స్పందించి గోకవరం రోడ్డులో ఉన్న బ్రాందీ షాపును రోడ్డుకి దూరంగా ఉండేలాగా చేస్తారని ఆయన కోరారు. ప్రభుత్వ, ఉన్నత అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి, తక్షణమే స్పందించి ఆ బ్రాందీ షాపును రోడ్డుకి దూరంగా నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు విజృంభణ నాయకులు మోసే, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా !
## - మోడరన్ అధినేత జి. వి. రావు .

ప్రజాభూమి, రామచంద్రపురం



ఈనెల 17నుండి జరగవలసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం 1,3 వ సెమిస్టరు పరీక్షలు వాయిదా పడ్డాయని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు తెలిపారు. ఈమేరకు ఈ సందర్భంగా ఆయన బుదవారం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున, అభ్యర్థుల అసౌకర్యానికి గురికాకుండా పరీక్షలు వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్ర పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ తెలియజేశారని పేర్కొన్నారు. 2,4సెమిస్టరు పరీక్షలు మాత్రం యధావిధిగా జరుగుతాయి అన్నారు. వాయిదా పడ్డ పరీక్షలు నవంబర్ 17 నుంచి జరుగుతాయని రావు ఈసంధర్భంగా పేర్కొన్నారు. అభ్యర్థుల ఈ విషయం గమనించాలని కోరారు.

## హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల పై సమీక్ష సమావేశం



ప్రజాభూమి, రాజమహేంద్రవరం

బుధవారం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి. గంధం సునీత జిల్లా కోర్టు ఆవరణలో అండర్ ట్రయిల్ ముద్దాయిల కమిటీ మీటింగ్, ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ మరియు హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విచారణలో ఉన్న ముద్దాయిల కేసుల దర్యాప్తు, చార్జ్ షీట్ ఫైల్ చేసే విషయంలో పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. బెయిలు/జామీనుల విషయంలో ఖైదీలు ఎదుర్కుంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించి, సంబంధిత న్యాయస్థానాలకు తగిన సిఫార్సులు చేశారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ బాడి మీటింగ్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యక్రమాలను బాధితుల పరిహారమునకు సంబంధిత అంశాల ను ఆమోధించడం జరిగినది హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాలను అనుసరించాలని అన్నారు. డిశంబరు 14 న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కార యోగ్యమున్న వీలైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలియచేసారు. ఈ సమావేశంలో ఒకటవ అధనపు జిల్లా న్యాయమూర్తి ఆర్. శివ కుమార్ , ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎమ్ అనురాధ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు , తూర్పు గోదావరి జిల్లా ఎస్. పి డి. ఎన్ . కిశోర్ , జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాములు , కాకినాడ అడిషనల్ ఎస్.పి ఎమ్. జె. వి. భాస్కర్ రావు , కోనసీమ జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ. వి. ఆర్. పి బి ప్రసాద్ , రాజమహేంద్ర వరం గవర్నమెంట్ ప్లీడర్ సి. హెచ్ . ప్రసాద్ , కొత్తపేట ఆర్ . డి ఓ అమలాపురం ఆర్. డి. ఓ., సెంట్రల్ జైలు, మహిళ జైలు , జిల్లా సబ్ జైలు అధికారులు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, పంచాయతి అదికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమిద్దాం... మన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపించుకుందాం

### - గ్రాడ్యుయేటర్ ఓటరు నమోదు అవగాహన సదస్సులో కూటమి నాయకులు

ప్రజాభూమి, రాజమహేంద్ర వరం,



రానున్న ఉమ్మడి తూర్పు – పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి అఖండ విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో శ్రమించాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓటరు నమోదు ఎలా చేయాలి, ఎలా చేయించాలన్న తదితర అంశాలపై రాజమండ్రి సిటీ నియోజకవర్గాని చెందిన ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జ్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాద చిరంజీవి, కూటమి నాయకులు యర్రా వేణు గోపాల రాయుడు, అత్తి సత్యనారాయణ, బొమ్ముల దత్తు తదితరులు మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందన్నారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసినప్పటికీ పట్టభద్రులు మళ్లీ ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన తరువాత ఆ ఓటు రద్దవుతుందన్నారు. ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఖచ్చితంగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు కావాల్సి ఉంటుందన్నారు. 2018లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల జాబితా, ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల జాబితా, ప్రజా సాధికార సర్వే జాబితా గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు. 90 శాతం మంది గ్రాడ్యుయేట్లు కూటమికి అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ శ్రద్ద తీసుకుని ఓటు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.

## యోగాలో బ్రాంజ్ మెడల్ సాధించిన న్యూ సెంచురి స్కూల్ విద్యార్థి

ప్రజాభూమి, కాకినాడ

గత నెల 29, తేదీన పిఠాపురం లో జరిగిన జూనియర్ యోగ పోటీల్లో కాకినాడ న్యూ సెంచురి స్కూల్ కి చెందిన గరగ శివ చరణ్ మెడల్ సాధించాడు, చరణ్ కు తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు, చరణ్ మాట్లాడుతూ తాను ఈ మెడల్ సాధించడాన ప్రదాన కారణం తన స్కూల్ లో యోగ అధ్యాపకులు ఇంద్ర, పి ఇ టి మణి అని అలాగే స్కూల్ యాజమాన్యం, తన తల్లి దండ్రుల ప్రోత్సాహం తో ఈ విజయం సాధించానని ఈ నెల 26, వ తేదీ న కర్నూలులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశాడు అనంతరం న్యూ సెంచురి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ యం వెంకట్, ప్రిన్సిపాల్ నిహారిక, స్కూల్ సిబ్బంది చరణ్ ను అభినందించారు.



## వాడవాడలా పల్లెపండుగ కార్యక్రమంలో శంకుస్థాపనలు!

**పలుచోట్ల మంత్రి తండ్రి సత్యం హాజరు.**
**ఆయా గ్రామాల్లో కొబ్బరికాయలు కొట్టిన సర్పంచులు.**





ప్రజాభూమి, రామచంద్రపురం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా బుధవారం కాజులూరు, రామచంద్రపురం మండలాల్లో వాడవాడలా పల్లెపండుగ శంకుస్థాపన కార్యక్రమాలు చేసారు. ఈసందర్భంగా వేగాయమ్మ పేట, అన్నాయి పేట, వెంకటయ్య పాలెం ,ఉట్రుమిల్లి ,గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి వాసంశెట్టి సత్యం శంఖుస్థాపనలు చేయడం జరిగింది. అలాగే కాజులూరు మండలం బందనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యన్నారాయణ బందనపూడి గ్రామ పంచాయితి పరిధిలో ఇంటర్నల్ సిసి రోడ్లు నిర్మాణానికి సలాది కరణ కుమార్ ఇంటి నుండి సలాది సుబ్రహ్మణ్యం ఇంటివరకు,సలాది విశ్వనాథం ఇంటి నుండీ బొండా కృష్ణ ఇంటివరకు, అదె విదంగా బొండా కృష్ణ ఆంటీ నుంచి న్యూ కాలని వరకు 12లక్షల 50వేల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణానికి తిరుమల వేణి శంకుస్థాపన చేశారు. కాగా బుధవారం మండల పరిధిలోని శలపాక,తనుకువాడ, ఆర్యా వటం, మతుకుకుమిల్లి, తర్లంపూడ °,టి.మామిడాడ ,తనుమళ్ళ,పెను మళ్ళీ,అంద్రంగి,ఐతపూడి, తిప్పి రాజుపాలెం తదితర గ్రామాల్లోఆయా గ్రామాల సర్పంచ్లు , ఆద్వర్యంలో శంకుస్థాపన చేశారు ఈకార్యక్రమంలో పెద్దిరెడ్డి నాగసుజాత, పెద్దిరెడ్డి చంద్రరావు, పెట్టా వీరనాయుడు, సూరంపూడి సుబ్బలక్ష్మి,పోతుల యాళ్ళ బుల్లబ్బాయి, పోతుల భవానీ, నరాల బాలరాజు, నరాల సుబ్బరాజు,ఎంపిడివో జె.రాంబాబు, టిడిపి మండల అధ్యక్షులు పేపకాయల నారాయణ రావు,వనుం వీరబ్రహ్మం, ఆయా గ్రామాల ఎంపిటిసిలు ,ప్రభుత్వ అధికారులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు .

## ఎమ్ బుక్ నిర్వహణా తీరుపై కలెక్టర్ ఆగ్రహం

### వారం రోజుల్లో నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశం

ప్రజాభూమి, రాజమహేంద్రవరం

మన బడి మన భవిష్యత్తు కింద జిల్లాలో 655 పనులకి చెంది పాఠశాలలో, కళాశాలల్లో రెండో దశలో చేపట్టిన పనుల రికార్డులు నిర్వహణ విషయంలో ఇంజనీరింగ్ సహాయకుల నిర్లక్ష్య వైఖరి ని ఉపేక్షించటం జరగదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం నాలుగు ఇంజనీరింగ్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో చేపట్టిన " మన బడి మన భవిష్యత్తు "స్కూల్స్ తరగతి గదుల నిర్మాణం, అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించడం కోసం ఖర్చుల రికార్డుల ఆడిటింగ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో మన బడి మన భవిష్యత్తు కింద పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సదరు పనులకి సంబంధించి సుమారు




రూ. 200 కోట్ల పనులను నాలుగు ఇంజనీరింగ్ విభాగాలు పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, సర్వ శిక్షా అభియాన్, మునిసిపల్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా సర్వ శిక్షా అభియాన్ అధికారి ఎస్ సుభాషిణి, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 4వ తేదీన కొవ్వూరు గోస్పాద క్షేత్రంలో గోదావరి నదికి మహా హారతి ఉత్సవం

**అధికారులు సమన్వయంతో శాఖల వారి కేటాయించిన ఏర్పాట్లు పటిష్టవంతంగా నిర్వహించాలి.**
**హారతి కి వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించాలి.**
**పురపాలక సంఘం అధికారులు త్రాగునీరు, శానిటేషన్ పక్కాగా నిర్వహించాలి.**
**ఆర్డీవో సుస్మిత రాణి**
**దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులు**

ప్రజాభూమి,కొవ్వూరు,



ప్రతి ఏడాది గోస్పాద క్షేత్రంలో గోదావరి నదికి మహా హారతి ఉత్సవంలో భాగంగా నవంబర్ 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించే గోదావరి మహా నీరాజనం, మహా హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో సుస్మిత రాణి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలోఆర్డీవో సుస్మిత రాణి, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులుతో కలిసిసంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుస్మిత రాణి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా గోష్పాద క్షేత్రంలో గోదావరి నదికి మహా హారతి కార్యక్రమాన్ని నవంబర్ 4వ తేదీ న నిర్వహించడం జరుగుతుందన్నారు. హారతి ఇచ్చే రోజున ఉత్సవ విగ్రహాలు వస్తాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున సుమారు పదివేల పైబడి హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు వస్తారని, ఇందుకు సంబంధించి మత్స్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, ఇరిగేషన్, పోలీస్, దేవాదాయ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఆయా శాఖలకు కేటాయించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. దాస సాహిత్య ప్రాజెక్ట్ అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులు మాట్లాడుతూప్రతి ఏటా తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో దక్షిణ గంగగా పిలవబడే పవిత్ర గోదావరి నదమ్మ తల్లికి అందించే ఆత్మీయ హారతి కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 4వ తేదీ సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని కొవ్వూరు పట్టణం పవిత్ర గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులతో దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరుగుతుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు స్వామివారి భజన బృందంతో గానామృత కార్యక్రమాలు అనంతరం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం తో పాటు గోదారమ్మకు హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, పోలీస్, రెవెన్యూ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు

## చంద్రబాబుకు ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం

### మద్యం పాలసీ. వైన్‌షాప్‌ల కేటాయింపులో అదే తేటతెల్లం
### :వైయస్సార్‌సీపీ సీనియర్ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి ధ్వజం

ప్రజాభూమి, తాడేపల్లి:

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆమలు చేస్తున్న మద్యం పాలసీలో ఎటువంటి పారదర్శకత లేదని, ఎక్కడికక్కడ దౌర్జన్యాలు, బెదిరింపులతో కమిషన్ల కోసం టీడీపీ నేతలు దాదులు సాగిస్తున్నారని వైయస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు. ఈ పాలసీతో ఊరూరా, ఇంటింటికి నేరుగా మద్యం ఏరులై పారే ప్రమాదం ఉందని, ఇందుకు బెల్ట్ షాపులను ప్రభుత్వమే ప్రోత్సహించేలా వ్యవహరించడం కారణమని ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ వ్యాపారంలో 15 శాతం కమిషన్ల కోసం రాష్ట్రానికి దౌర్జన్యాల సంస్కృతి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. నాణ్యమైన మద్యం అని చెప్పి కేరళ బ్రాండ్‌ను కర్ణాటకలో రూ. 90 కే అమ్ముతుంటే, ఇక్కడ దాన్ని రూ. 99కి అమ్మడం ఏ విధమైన పారదర్శకత అని మాజీ చీఫ్ విప్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో వైన్‌షాప్‌లను 33 శాతం తగ్గించడంతో పాటు, 43 వేల బెల్టుషాప్‌లు రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేసిన శ్రీకాంత్‌రెడ్డి,



ఇప్పుడు ప్రభుత్వం ఇష్టారాజ్యంగా మద్యం దుకాణాలు పెంచి, ఊరూరా బెల్ట్ షాపులు పెట్టుకునేలా చర్యలు చేపడుతోందని దుయ్యబట్టారు. జగన్‌గారి సంక్షేమ పథకాలతో మహిళల ఆర్థిక మూలాలు ఇప్పుడిప్పుడే బలపడుతుంటే, వాటిని తుంచేలా గ్రామాల్లో మద్యపానాన్ని ప్రోత్సహించి కుటుంబాలు రోడ్డున పడ్డాసరే, ఆదాయం పెంచుకునేలా వ్యవహరించడం సబబు కాదని తేల్చి చెప్పారు. ఇంకా గత ప్రభుత్వ హయాంలో ఒక్క డిస్టిల్లరీకి కూడా అనుమతి ఇవ్వలేదన్ని మాజీ చీఫ్ విప్.. 2014%-%19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం అనుమతించిన డిస్టిల్లరీల వివరాలు తెలిపారు. ఇప్పుడు కూడా సీఎం చంద్రబాబుకు ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు తప్ప, ప్రజారోగ్యం, మహిళా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఎలాంటి శ్రద్ధ లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే మద్యం మత్తులో రాష్ట్రంలో అత్యాచారాలు, రాజకీయ హత్యలు, ఘర్షణలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుంటే, ఇప్పుడు మద్యంను ఏరులై పారించాలన్న చంద్రబాబు ఆలోచనపై ప్రజలు తిరగబడడం ఖాయమని శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు.

## విధుల్లోకి తీసుకోవాలని 1100 రోజులు పూర్తి

### -కాకినాడ జీజీహెచ్ వద్ద నిరసన ధర్నాలు
### -నేటికీ పట్టించుకోని పాలకులు

ప్రజాభూమి, కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 2018 అక్టోబర్ లో డిఎంఈ ఆర్డర్ ద్వారా జీవో నెం 151 ప్రకారం చేరి 2020 ఆప్కోస్ లో కలపబడి 2021 సెప్టెంబర్ లో అక్రమంగా తొలగించబడిన వివిధ జిల్లాల బోధన ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గత 1100 రోజుల నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన ధర్నా నిర్వహిస్తున్నారు. 2018 నుండి 2021 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, టైలర్, ఎలక్ట్రిషన్, లిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నామని, డిఎంఈ ఫోన్ ఆదేశాల మేరకు మమ్ములను కక్షపూరితంగా హఠాత్తుగా తొలగించడం జరిగిందని, హైకోర్టును ఆశ్రయించగా రిట్ పిటిషన్ వేసి ఉద్యోగాలను తొలగించవద్దని స్టే ఆర్డరు ఇవ్వగా ఆర్డరును ఖాథర్ చేయకుండా ప్రభుత్వ ఉన్నత అధికారులు తమపై స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తెలియజేశారు. కాకినాడ జిల్లా కలెక్టరును పలుమార్లు కలిసిన ఉపయోగం లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. గత ప్రభుత్వం తమను కక్షపూరితంగా తొలగించి హైకోర్టు ఆర్డర్లను పక్కనపెట్టి తమపై కక్ష తీర్చుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై అనేక నమ్మకాలను పెట్టుకున్నామని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. గత 1100 రోజుల నుండి వేరే ఉద్యోగాలు చేయకుండా ఈ ఉద్యోగాల కోసమే తమ న్యాయ పోరాటం చేస్తున్నామని తెలియజేశారు. ఈ నిరసన ధర్నాలో కాకినాడ ప్రభుత్వ ఆప్కోస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు - తహశీల్దార్ మురాద్వావలీ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



తుఫాను ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని మండల తాసిల్దార్ మురాద్వావలీ తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ లో తేటి శివ శంకర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మూడు బృందాలుగఏర్పాటు చేశామని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని మండల పరిధిలో ఏదైనా విపత్తు జరిగితే సిద్ధవటం జిల్లా ప్రతి హై స్కూల్లో వారికి ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేశామని పల్లె ప్రాంతాల్లో మా సిబ్బందిని అప్రమత్తం చేశామని పెన్నా నది వరద నీటిమట్టంపై ఇరిగేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక ఇస్తున్నారని వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.

## కానిస్టేబుల్ కు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు

లక్కీరెడ్డి పల్లి, ప్రజా భూమి



లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్గా కొండూరు సతీష్ రాజు తన విధులను ముగించుకొని స్వగ్రామం శిబ్యాల పోతున్న సమయంలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం నుంచి కింద పడ్డాడు. ఆస్పత్రి యందు చికిత్స పొందుతూ మృతి చెందారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు డి.ఎస్.పి ఆదేశాలతో సీఐ వరప్రసాద్ మరియు సిబ్బంది తన స్వగ్రామం వైకుంఠ రాచపల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే పోలీసు శాఖ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

## మాజీ ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన ఎండిఓ

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల టీడీపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )ని వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి రెడ్డిని బుధవారం వేంపల్లె ఎండిఓ కె .కుల్లాయమ్మ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

లక్కీరెడ్డి పల్లి, ప్రజా భూమి



లక్కిరెడ్డిపల్లి, అనంతపురం గ్రామాలలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది సమావేశం జరిగినది. ఇందులో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన,ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారురులు, పాల్గొని, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని అందుబాటులో వుండే అంశాలు తెలియపరుస్తూ , తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా ఉండాలని ప్రోత్సాహించడం జరిగింది. వివిధ పంటల సస్యరక్షణ చర్యలు గురించి లక్కీరెడ్డిపల్లి వ్యవసాయ అధికారిని జయరాణి రైతులకు తెలియ చేశారు.ట్రాక్టర్లు, స్ప్రేయర్స్, తర్పాలిన్ సీట్స్, జింక్, పివిసి పైప్స్ కావాలని రైతులు అడిగారు. ప్రకృతి వ్యవసాయం లో, కషాయాల ప్రాముఖ్యత తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో సహాయ సంచాలకులు (వ్యవసాయ శాఖ) జయరాణి,మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కేరోలిన్,అనూష గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్, సాయి, నాగరాజు తదితర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిన మిద్దె,రెండు లక్షల ఆస్తి నష్టం

### సంఘటన స్థలాన్నీ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, ఇంచార్జ్ లు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులపట్టణంలో గత మూడు రోజులగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న క్రిస్టియన్ కాలనీలో నివాస ముంటున్న కౌన్సిలర్ కాంతమ్మ ఇల్లు వానలకు నాని బుధవారం తెల్లవారుజామున కూలిపోయింది. దీంతో సుమారు రెండు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిప ల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వల్లెపు వరప్రసాద్ లు సంఘటన స్థలానికి చేరుకొని కూలిన మిద్దెను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు పడుతుండడంతో పాత మిద్దెలలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పడిపోయినఇంటి యజమానికి ప్రభుత్వం సాయం చేసి ఆదుకోవాలని అన్నారు. అలాగే కుంగిపోతున్న మిద్దెను నెర్రలు చీలిన గోడల ను వారు పరిశీలించి ఇండ్లు అంతా ఖాళీ చేసి వేరే ఇంట్లోకి చేరాలని వారికిసూచించారు.

## హెూటల్లో పనిచేస్తున్న సంగీత మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని ఏ కొండాపురం గ్రామంలోని పవిత్ర హెూటల్లో పని చేస్తున్న కర్ణాటక వాసి, 21 ఏళ్ల సంగీత, గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ తాడపత్రి ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతూ నిన్న ఉదయం 8 గంటలకు మరణించింది. సంగీతకు భర్త నాగరాజు కు మూడు సంవత్సరాల పాప ఉన్నారు.సంగీత మృతి సమాచారం కర్ణాటకలో ఉన్న బంధువులకు తెలియజేయడంతో, వారు ఈ రోజు తాడిపత్రి కీ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో, సంగీత తమ్ముడి ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై హేమాద్రి తెలిపారు. పుట్లూరు మండల ఎమ్మార్వో ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ హేమాద్రి తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర,సాంకేతిక కళాశాల లో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ వేడు కలకు ముఖ్య అతిధిగా డాక్టర్ ఎమ్. హరిత వైఎస్ఆర్ కడప ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పాల్గొన్నారు. గౌరవ అతిధులుగా డాక్టర్ జి. కిషోర్ బాబు అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, పులివెందుల డాక్టర్ ఆర్. నాగరాజు , అసోసి యేట్ డీన్, ఉద్యాన కళాశాల వారు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ మాట్లాడుతూ మెరుగైన జీవితం మంచి భవిష్యత్తు కోసం సరియైన ఆహారం తీసుకోవాలన్నారు. భారత దేశంలో భవిష్యత్తు అంతా ఫుడ్ ప్రాసెసింగ్ రంగా నిదే అని అన్నారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సరైన పౌష్టిక ఆహారం గురించి అందరికి అవగాహన కల్పించటంలో , ప్రాసెసింగ్ శాతం పెంచటానికి, ఫుడ్ వేస్టేజ్ అరికట్టడంలో అయిన ఫుడ్ టెక్నాలిజిస్ట్ పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ఆహార కల్తీని ఎలా సులువుగా గుర్తించవచ్చో ప్రదర్శన నిర్వహించారు, నాల్గొవ సంవత్సర విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆహార ఉత్పత్తులను ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ ఎమ్. హరిత , వైఎస్ఆర్ కడప ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ విద్యార్థుల తయారు చేసిన ఆహార ఉత్పత్తులను, ఆహారంలో కల్తీని సులువుగా గుర్తించే పరీక్షల ప్రదర్శన ఆసక్తిగా తిలకించి, విద్యార్థులకు కొన్ని సూచనలు, ఎఫ్.ఎస్. ఎస్.ఏ.ఐ పద్ధతుల గురించి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎల్.బి.ఐ సెంటర్ లో ఉన్న చిరుధాన్యాలు, పండ్లు ప్రాసెసింగ్ కోసం ఏర్పాటు చేసిన యంత్రాలు ఉపయోగ వివరాలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ , కళాశాల ఎల్.బి.ఐ ఇంచార్జి ఇంజినీర్ నజ్మా హాఫీజ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ వచ్చిన అతిథులకు వివరించారు. కళాశాలలో ఉన్న ప్రయోగశాలలు అతిథులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి ఓ.ఎస్.ఏ. డాక్టర్ నివేదిత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా హాఫీజ, ఓ.ఎస్.ఏ. డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బా రెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు

### పాలనా విధానం, పథకాల అమలు తీరు నచ్చి టిడిపిలోకి చేరుతున్నామన్న నాయకులు

### టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లె రోడ్డు టిడిపి కార్యాలయం సమీపంలో ఉన్న సారెడ్డి గంగాధర్ రెడ్డి, సారెడ్డి పార్థసారథి రెడ్డి, భూమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, పోచంరెడ్డి రఘునాథ్ రెడ్డి, తిప్పిరిపాటి రమేష్ ,షేక్ భాషా, జగదీశ్వర్ రెడ్డి సూర్యనారాయణ రమేష్ తదితరులనువైకాపా పార్టీ నుండిటిడిపిలో మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి, తూగుట్ల మధు సూదన్ రెడ్డి లు చేర్పించే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పార్టీలో చేరేవారికి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నుండి టిడిపిలోకి వలసలు మొదలయ్యాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుండడం తో టిడిపి పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నర న్నారు.ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన సారెడ్డి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనావిధానం, ఇచ్చిన హామీలు అమలు చేసే విధానం, పథకాల కు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో కూటమి ప్రభు త్వం ముందుంది అన్నారు.గత వైకాపా ప్రభుత్వం లో నాయకులు, కార్యకర్తలను జగన్మోహన్ రెడ్డి విస్మరించడం జరి గిందన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవే రుస్తారని ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. దీపావళికి దీపం పథకం ద్వారా మహిళ లకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇవ్వడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథ రెడ్డి,పార్థసారధి రెడ్డి, సిద్ధారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,దేవిరెడ్డి సంజీవ రెడ్డి,అమర్,టైగర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొగమూరు వాగును పరిశీలించిన ఎస్ఐ

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పెద్ద ఓబన్న అన్నా రు. పులివెందుల- ముద్దనూరు ప్రధాన రహదారి మార్గమధ్యంలో ఇనగలూరు గ్రామం వద్ద బుధవా రం మొగమూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండ దంతో,పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతం లో అల్పపీడనం కొనసాగుతుందని రెండు రోజులు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉందన్నారు. మండలంలోని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరు నివాసం ఉండరాదు అన్నారు. పరివాహ ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని తెలిపారు. మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు వెళ్లొద్దని,పశువులను కూడా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## నడిమివంక, మరువవంకల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలి

### - ఎక్కడా నీరు నిలబడకుండా పనులు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము



భారీ వర్షాల దృష్ట్యా నగరంలోని నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.ఆదేశించారు.బుధవారం భారీ వర్షాల దృష్ట్యా అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నగరంలోని ఆరవ రోడ్ పరిధిలోని కైలాసం రోడ్ ఉన్న నడిమి వంకలో, సోమనాథ్ నగర్, తపోవనం బైపాస్, యువజన కాలనీ, కొవ్వూరు నగర్ బైపాస్ లో నడిమి వంక, డా.బిఆర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగంగా చేపట్టాలని, ఎక్కడ కూడా నీరు నిలబడకుండా చూడాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధగా పనిచేయాలని, నగరాన్ని శుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్ ని నిషేధించడం, వేస్ట్ సెగ్రిగేషన్, వేస్ట్ డిస్పోజల్ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా చోట్ల ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆరవ రోడ్ పరిధిలోని కైలాసం రోడ్ ఉన్న నడిమి వంకలో తాగునీటి పైప్లైన్ మార్చాలని, విద్యుత్ వైర్లు కిందికి వచ్చాయని, వాటిని తొలగించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైప్ లైన్ మార్పునకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ వైర్లు కిందకి ఉన్నాయని వాటిని మార్చాలని ఆర్డిఓని ఆదేశించారు. ప్రజలందరూ కాలువలో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్స్ వేయరాదన్నారు. రాబోవు రోజుల్లో ప్లాస్టిక్ ఎక్కడ వాడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ హరికుమార్, నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కరరావు, ఈఈలు షాకీర్ హుస్సేన్, రాధాకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మూర్తి, ఏఈలు, పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహశీల్దార్ బి.రామచంద్రుడు

ప్రజాభూమి పులివెందుల(తొండూరు)



తుపాను ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ బి రామచంద్రుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు పాడి రైతులు పశువులను లోతట్టు ప్రాంతాలలో వృక్షాలు, టవర్ల కింద మేప కూడదన్నారు. పశువులను ఎలక్ట్రికల్ స్తంభాలకు,వేలాడే తీగలకు,ట్రాన్స్ఫార్మర్ల దగ్గర కట్టి వేయరాదన్నారు. పాడి ఆవులను వర్షాలకు తడవకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంటకు రాత్రి వేళలల్లో కాపలా వెళుతున్న రైతులు తప్పనిసరి పరిస్థితుల్లోమాత్రమే వెళ్ళని ఆయన పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల్లోని వంకలు వాగులు నదులు కాల్వలు దగ్గర జాగ్రత్త పాటించాలనిన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు బయటకు రావాలేతప్ప అనవసరంగా ఎవ్వరూ రాకూడదు అన్నారు. మరిన్ని వివరాలు ఫోన్ నెంబర్ 7674950741 సంప్రదించాలన్నారు.


## పెద్దదర్గా ఉరుసుకు డిప్యూటీ సిఎంకు ఆహ్వానం



ప్రజాభూమి,,కడప

ప్రసిద్ధిగాంచిన కడప పెద్దదర్గా ఉరుసు ఉత్సవాలకు హాజరుకావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ, నిర్వాహకులు ఆహ్వా నించారు. బుధవారం విజయవాడలో డిప్యూటీ సిఎంను కలిసి వారు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. నవంబర్ 3 నుంచి పెద్దదర్గా ఉత్సవాలు ప్రారంబ వుతాయి. 16వ తేదీన గంధం, 17న ఉరుసు, 18న ముషాయిరా ఉంటాయి.

## స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి : యుటిఎఫ్



ప్రజాభూమి,,కడప

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20వ తేదీ కడప యుటిఎఫ్ భవన్లో స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో స్వర్ణోత్సవ మహాసభలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించి, సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించనున్నామని పేర్కొన్నారు. పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ప్రాథమిక విద్యను నిర్వీర్యపరుస్తూ విద్యను ప్రయివేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఎన్నికలకు ముందు పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై హామీలు ఇస్తున్నారు తప్ప పరిష్కారంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. వీటిపై చర్చించి సమస్యల సాధన కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం భవిష్యత్తులో పోరాటాలు నిర్మించేందుకు ఈ మహాసభలను వేదికగా చేసుకోబోతున్నామన్నారు. ఈ సభలకు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతోటి, జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అనురాధ, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని వివరించారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, కడప నగర అధ్యక్షుడు ఎల్.కరీ ముల్లా, నాయకులు పెంచలయ్య, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పీ నూతన సీఈవో



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను అనంతపురం జిల్లా జడ్పీ నూతన సీఈవో వెంకటసుబ్బయ్య బుధవారంమర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించారు.

# "అనంత"లో వైభవ్ జువెలర్స్ ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### పాల్గొన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఐపీఎస్ అధికారిణి అంజనాసిన్హా



ప్రజాభూమి, అనంతపురము

నగరంలో వైభవ్ జ్యువెలరీ షాప్ 16 బ్రాంచ్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఐపీఎస్ అధికారిణి అంజనా సిన్హాలతో కలసి ఎంఎల్ఏ ఈ జ్యువెలరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి మాట్లాడుతూ, వైభవ్ జువెలర్స్ 16వ బ్రాంచ్ ను అనంతపురంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి షోరూమ్స్ నగర అభివృద్ధిని సూచిస్తుందన్నారు. ఈ జువెలర్స్ పని చేసే సిబ్బంది నియామకంలో స్థానికులకు అవకాశం కల్పించాలని సూచించారు. నగరంలో ఎలాంటి వ్యాపారానికైనా మా సహకరం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి భరోసా కల్పించారు.

# విద్యుత్ ఏఇ పనితీరుపై రైతుల ఆగ్రహం

### మాకు ఇ ఏఈ వద్దంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికు స్థానిక ఎమ్మెల్యేకు మొర



ప్రజాభూమి,మడకశిర:

విద్యుత్ ఏఇ పనితీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరాపురం మండలం పులి కుంట గ్రామ రైతులు బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఇ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ ను అందించడం లేదని వాపోయారు. నాణ్యమైన విద్యుత్ కరువై సర్వీస్ వైర్లు, మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 11 కె.వి లైన్లను మరమ్మత్తులు చేయకపోవడంతో విద్యుత్ సరఫరా పట్ల గ్రామంలో నిత్యం తీవ్ర అంతరాయం కలుగుతుందని అధికారులు అస్తవ్యస్తగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని మండి పడ్డారు. వినియోగదారుల నుండి సర్వీస్ చార్జీలు వసూలు చేస్తూ సర్వీస్ మాత్రం ఇవ్వడం లేదంటూ వాపోయారు. అధికారుల పనితీరు మాటల్లోనే మాత్రమే ఉందని చేతుల్లో లేదని విమర్శించారు. మండల ఏఇ దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లిన స్పందించడం లేదని మాకు ఈ ఏఇ వద్దని స్థానిక ఎమ్మెల్యేకు రాష్ట్ర ముఖ్యమంత్రికు మొరపెట్టుకున్నారు.

# సి.పి.ఆర్.పై పోలీసులకు అవగాహన

### అవగాహన కల్పించిన వైద్యాధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రీససైటేషన్)పై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, అసోసియేట్ ప్రొఫెషర్ డాక్టర్ భూషణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సౌజన్య, జిల్లా పోలీస్ యూనిట్ ఆసుపత్రి డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ లు పాల్గొని సి.పి.ఆర్.పై అవగాహన కల్పించారు. విధుల్లో ఉన్నప్పుడు పోలీసు సిబ్బందికే కాకుండా ప్రజలకు సైతం ఒక్కోసారి గుండె పోటు వచ్చి గుండె, ఊపిరితిత్తులు పని చేయకుండా ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయాలలో సిపిఆర్ పద్ధతి ద్వారా మళ్లీ ఈ అవయవాలు పని చేసేలా డెమో నిర్వహించారు. గుండెపోటు వచ్చిందని గుర్తించిన వెంటనే సదరు వ్యక్తి ఛాతిపై రెండు చేతులు ఉపయోగించి ప్రాణాలు ఎలా నిలపవచ్చో అవగాహన కల్పించారు. సి.పి.ఆర్. పట్ల పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించిన వైద్యాధికారులను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఆర్ ఎస్ ఐ లు రమేష్ నాయక్, మగ్బుల్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# సారూ జర ఈ రోడ్డు గురించి పట్టించుకోరు..!



ప్రజాభూమి మడకశిర

రొళ్ల మండలం రత్నగిరి పంచాయతీ శివ బాలయోగి నగర్ ఎస్సీ కాలనీ వాసులకు కాలని ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు గ్రామంలో సరైన రోడ్డు సౌకర్యం లేక ఆ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.కాలనీ ఏర్పాటు చేసినప్పుడు మట్టి తోలించి రోడ్డు ఏర్పాటు చేశారు.తదానంతరం ఆ రోడ్డు గురించి పట్టించుకున్న వారు లేరు. ఉత్త మట్టి ఉండడంతో చిన్నపాటి వర్షం వస్తే చాలు రోడ్డంతా బురద మయమే ఆ కాలనీలో నడవాలంటే నరకయాతనే అనుభవిస్తున్నారు.ఈ కాలనీ గురించి స్థానిక నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని దళితులంటే చిన్న చూపా అని ఆ కాలనీ ప్రజలు నాయకులను,అధికారులను విమర్శిస్తున్నారు. గ్రామాల్లో చోట, మోటా నాయకులు ఏమో మా లీడర్ గొప్ప అంటే, మా లీడర్ గొప్ప అని వారికి భజనలు చేస్తున్నారరే.కానీ రోడ్డు గురించి గ్రామ కు కావలసిన సదుపాయాల గురించి మాత్రం పట్టించుకోరు. గుంతలు ఉన్న రోడ్డుమీద వాహనాలు కానీ ప్రజలు కానీ ప్రమాదాలకు గురైతే అప్పుడు ఎక్కడా లేని మానవత్వం బయటకు వస్తుంది అదే ముందు జాగ్రత్త పడి రోడ్డు వేస్తే ప్రమాదాలు జరగకుండా చూడవచ్చు ఇంకనైనా స్థానిక నాయకులు అధికారులు వెంటనే స్పందించి పల్లె పండుగ కార్యక్రమంలోనైన మా గ్రామన్ని గుర్తించి సిమెంట్ రోడ్డు వేయించాలని ఆ కాలనీవాసులు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించుకుంటున్నారు.

# రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటి

- అనంతపురంలోని పరిటాల నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- తన స్వగ్రామం బండమీదపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నగరంలోని పరిటాల నివాసానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెళ్లారు. ఎమ్మెల్యే సునీతతో సుమారు అరగంట పాటు పలు అంశాల గురించి చర్చించుకున్నారు. అనంతపురం నగరం- అనంతపురం రూరల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడ చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఇరువురు నేతలు చర్చించారు. అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి స్వగ్రామం రాప్తాడు మండలం బండమీదపల్లిలో జరిగే కార్యక్రమాల గురించి కూడా ఇద్దరు నేతల మధ్య ప్రస్తావ-నకు వచ్చింది.

ఈ భేటి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, రాప్తాడు, అనంతపురం నియోజకవర్గాలు కలిసి ఉన్నాయని.. ఈ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వాటి గురించి చర్చించుకున్నట్టు వివరించారు.

# వాల్మీకి మహర్షి రాష్ట్ర స్థాయి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. నేడు ఘనంగా కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ఈ నెల 17న జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మహర్షి వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొంటారు. రాష్ట్రస్థాయి వేడుకలు అక్టోబర్ 17వ తేదీ అనంతపురంలోని గుత్తి రోడ్డు మార్కెట్ యార్డ్ పక్కన ఉన్నటువంటి బల్లా కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాట్ల ను, పాతూరులోని పవర్ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి వాల్మీకి విగ్రహం సర్కిల్ వద్ద జరిగే ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర సంచాలకులు, బీసీ వెల్ఫేర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున.ఏ.తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు అధికారులకు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. వాల్మీకి మహర్షి రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బిసి -ఏ అడ్మినిస్ట్రేటివ్ సపోర్టింగ్ యూనిట్ ఉమాదేవి. జి., డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, అనంతపురం అర్బన్ తహసీల్దార్ హరికుమార్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట సుబ్బయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అదమరిస్తే పెను ప్రమాదమే....!!

### -నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారులు -చేతికందేఎత్తులో విద్యుత్ తీగలు



ప్రజాభూమి,హిందూపురం టౌన్


విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వెనుక పెను ప్రమాదం దాగి ఉంది. చిన్నపాటి నిర్లక్ష్యం పెను ప్రమాదాన్ని కలిగించే పరిస్థితి నెలకొంది. కేవలం మూడు అడుగుల ఎత్తులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు బయటకు కనిపించేలా విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. ఆ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. నిత్యం వందలాది మంది వాహన చోదకులు, స్కూల్ బస్సులు, స్కూల్ పిల్లలు సైకిల్ మీద తిరిగే రహదారిలో ఈ విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేయడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆ విద్యుత్ నియంత్రికకు పక్కనే రహదారి మీద నీటి నిల్వ, అది కాస్తా విద్యుత్ తీగలకి తాకిందో మనిషి మరణం పక్కా. స్కూల్ బస్సు, వాటర్ ట్యాంకర్, ఏ ఇతర వాహనాలు కొద్దిపాటిగా తాకినా పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది.హిందూపురం పట్టణంలోని డిబి కాలనీ ఎస్ డి జి ఎస్ డిగ్రీ కళాశాల వెనుక ప్రహరీ గోడ పక్కనున్న రహదారిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దాని విద్యుత్ తీగలు మూడు అడుగుల ఎత్తులో ఉండడం ఒక ఎత్తైతే దాని పక్కనే మట్టి రోడ్డు వర్షం పడిందో ఆ మట్టి రోడ్ లో నీరు నిల్వ ఉంటుంది. వాహనదారులు, చోదకులువెళ్లాల్సిన దుస్థితి. అయితే ఆ ట్రాన్స్ ఫార్మర్ రోడ్డుకు ఆనుకుని ఉండడంతో స్కూల్ పిల్లలు, వృద్ధులు ఏమాత్రం ఏమరపాటు కు గురైయితే ట్రాన్స్ ఫార్మర్ తీగలపై పడాల్సిందే. రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్లినా ట్రాన్స్ ఫార్మర్ తీగలు తగిలే విధంగా ఉన్నాయి. విద్యుత్ అధికారులకు కాలనీవాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలను రక్షించిన వారవుతారని, విద్యార్థులు సైకిళ్లపై వెళ్లేటప్పుడు కొద్దిగా పట్టు తప్పితే విద్యుత్ నియంత్రికకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలపై జీవచ్ఛవంలా పడాల్సిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె వేయించాలనిల లేదా ట్రాన్స్ ఫార్మర్ అయినా మరోచోటకు మార్పిస్తే ప్రజల ప్రాణాలను రక్షించిన వారవుతారని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ దిశగా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా గ్యార్మీ వేడుకలు

### -రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని మతాల పర్వదినాలు ప్రాధాన్యతగా భావించి కార్యక్రమాలు నిర్వహణ - జిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని మహబూబ్ సుబహాని దర్గాలో బుధవారం గ్యార్మీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ విచ్చేసి దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు ఇక్కడ ఉండటం ముదావహమన్నారు. ఆయా మతాలకు సంబంధించిన ముఖ్యమైన పర్వదినాలు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇక్కడ అన్ని మతాల వారు ఒక్కటేననే భావనతో ఉంటున్నారన్నారు. అందరూ కలిసి మెలసి హెూదాలు మరచి నిమగ్నం కావడం, భోజనం చేయడం శుభ పరిణామమన్నారు. పోలీసు కుటుంబాలే కాకుండా నగర ప్రజలు కూడా సహృదయంతో భోజనాలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. పోలీసులకు ప్రజలు మరింత సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ మునిరాజ, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవికుమార్, మహబూబ్ బాషా, సి.ఐ.లు క్రాంతికుమార్, శ్రీకాంత్, శాంతిలాల్, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇస్మాయిల్, దేవానంద్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఎస్పైలు, ఆర్ ఎస్ ఐ లు, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, సరోజ, దర్గా కమిటీ సభ్యులు మసూద్ వలీ, షేక్షావలి, నాగరాజు, ఖాదర్ వలీ, అల్లాబకాష్, దౌలా, పాల్గొన్నారు.





# మహర్షి వాల్మీకి జయంతోత్సవాలను విజయవంతం చేయాలి

### - అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము

మహర్షి వాల్మీకి జయంతోత్సవాలను విజయవంతం చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర మహర్షి వాల్మీకి విగ్రహానికి పుష్పమాల వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 11 గంటలకు గుత్తి రోడ్డులోని మార్కెట్ యార్డ్ పక్కనున్న సప్తగిరి బల్ల కన్వర్షన్ హాల్ నందు సభా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకి నాయకులు, ప్రజా ప్రతినిధులు, వాల్మీకి బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమం

### - ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ.49.50 లక్షల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ప్రజాభూమి, అనంతపురము

గార్లదిన్నె మండలంలోని యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ.49.50 లక్షల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రోడ్ల నిర్మాణ పనులకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే అమిలినేని

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా ఎస్పీ జగదీష్ ను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, దొంగతనాల నివారణతో పాటు పోలీస్ యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేసేలా చూడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎస్పీని కోరారు.

# పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### -మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా వంద శాతం పన్నులను వసూలు చేయాలని, ఇందులో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ తన చాంబర్ లో నోడల్ అధికారులు, సూపర్ వైజర్లతో పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ రోజూ నిర్దిష్ట లక్ష్యం ఏర్పాటు చేసుకుని, ఆ లక్ష్యం పూర్తి చేయాలన్నారు. నోడల్ అధికారులు, సూపర్ వైజర్లు వారి పరిధిలో ఉన్న సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షలు నిర్వహించుకుని, వారికి రోజుకు నిర్దిష్ట లక్ష్యం కేటాయించి పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. దీంతో పాటు మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వంద శాతం పన్ను వసూలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677